# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 05, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 24 - మార్చి - 2025


## డీలిమిటేషన్‌పై వారి మౌనం సరికాదు'

### సొమ్ము సౌత్ ది.. సోకు నార్త్ ది

డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం కాదని, ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు.




జనాభా ఆధారంగా సీట్లను విభజిస్తే దక్షిణాదికి జరిగేది తీరని నష్టమేనని ఆమె తెలిపారు.

సొమ్ము సౌత్ ది..సోకు నార్త్ ది అనే పరిస్థితి ఎదురు కాక తప్పదని ఆమె హెచ్చరించారు.

డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం కాదని, ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు.జనాభా ఆధారంగా సీట్లను మిగతా 2లో

## డీలిమిటేషన్‌తో రాజకీయ అధికారాలను కోల్పోతాం



లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం

జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆరోపించారు.

చెన్నై: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం ప్రారంభమైంది.ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి మిగతా 2లో

## చంద్రబాబుకి అలా చెప్పిన అధికారి ఎవరు?

### తిరుమలలో తాగునీటి కొరత రాబోతోంది



తెలుసని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అంటున్నారు.

తాజాగా తిరుమల పర్యటనలో సీఎం చంద్రబాబు చేసిన ప్రకటనలకు, విమర్శలకు భూమన ఘాటుగా బదులిచ్చారు.

అలిపిరి వద్ద ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం.

తమ రాజకీయ అవసరాల కోసం దేవుళ్లను, సనాతన ధర్మాన్ని వాడుకోవడం మాత్రమే చంద్రబాబు, పవన కళ్యాణ్‌లకు మాత్రమే

తిరుపతి : తమ రాజకీయ అవసరాల కోసం దేవుళ్లను, సనాతన ధర్మాన్ని వాడుకోవడం మాత్రమే చంద్రబాబు, పవన కళ్యాణ్‌లకు మాత్రమే తెలుసని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అంటున్నారు. తాజాగా తిరుమల పర్యటనలో సీఎం చంద్రబాబు చేసిన ప్రకటనలకు, విమర్శలకు భూమన మిగతా 2లో

## 'మీరు వైఎస్ జగన్ దగ్గర ట్రైనింగ్ తీసుకోవాల్సిందే'




- ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే అది వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమన్నారు మాజీ మంత్రి పేర్నినాని.
- ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలనపై నిప్పులు చెరిగిన పేర్ని నాని.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి వైఎస్ జగన్ దగ్గర ట్రైనింగ్ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు సూచించారు.

కృష్ణాజిల్లా: ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే అది వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమన్నారు మిగతా 2లో

## 'కుంటల చుట్టూ ఆ మొక్కలు పెంచండి'

ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలన్న డిప్యూటీ సీఎం

రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్ష

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలం, పూడిచర్లలో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పొలాల్లో సేద్యపు నీటి కుంటల(ఫామ్ పాండ్స్) నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.930 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 1.55 లక్షల ఫామ్ పాండ్స్ కు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు.

ఈ క్రమంలో ఉపాధి కూలీలతో కలిసి స్వయంగా గడ్డపార పట్టి గుంత తవ్వి సేద్యపు గుంత పనులు ప్రారంభించారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్ఠం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

ఏపీ కష్టాల్లో ఉన్న సమయంలో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని... మొత్తం 175 సీట్లలో 164 సీట్లను కట్టబెట్టి ఘన విజయం అందించారని చెప్పారు.

కూటమికి 21 ఎంపీ స్థానాలను కట్టబెట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నామని చెప్పారు.

### గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు

### చంద్రబాబే నాకు స్ఫూర్తి: పవన్ కల్యాణ్

### చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమన్న పవన్



పూడిచర్ల: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలం, పూడిచర్లలో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పొలాల్లో సేద్యపు నీటి కుంటల(ఫామ్ పాండ్స్) నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.930 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 1.55 లక్షల ఫామ్ పాండ్స్ కు మిగతా 2లో

## వారిపై కఠినంగా ఉండాలి



- తూర్పు గోదావరి జిల్లాలోని నల్లజర్ల మండలంలో గల దూబచర్లగాంధీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటనను ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖండించారు.
- ఈ ఘటనపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో రాష్ట్ర సచివాలయంలో సమీక్ష చేశారు.

అమరావతి: తూర్పు గోదావరి జిల్లాలోని నల్లజర్ల మండలంలో గల దూబచర్లగాంధీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత మిగతా 2లో

## అమెరికా నుంచి 5 లక్షల మంది బహిష్కరణ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు.

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో మిగతా 2లో

## గాజాపై మళ్లీ విరుచుకుపడ్డ ఇజ్రాయెల్



నివాసాలపై దాడుల్లో 110 మంది మృతి డెయిర్ అల్-బలాహ్: గాజాలోని పాలస్తీనియన్లకు రాత్రి కాళరాత్రే అయ్యింది

నివాసాలపై దాడుల్లో 110 మంది మృతి డెయిర్ అల్-బలాహ్: గాజాలోని పాలస్తీనియన్లకు రాత్రి కాళరాత్రే అయ్యింది. మిగతా 2లో

## ట్రంప్‌తోనే తేల్చుకుంటా...



రష్యా, ఉక్రెయిన్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి ఇంకా పాజిటివ్ స్టెప్ పడలేదు.

కీవ్: రష్యా, ఉక్రెయిన్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి మిగతా 2లో

## ఎస్సీ వర్గీకరణ పై జగన్ వైఖరేంటో స్పష్టం చేయాలి




- ఎస్సీ వర్గీకరణపై ఏపీ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చారిత్రక విజయమని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.
- ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును గురువారం ప్రవేశ పెట్టగా.. ఈ బిల్లుకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

## డీలిమిటేషన్‌కు మేము వ్యతిరేకం

చెన్నైలో కాసేపట్లో డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం

తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన భేటీ

డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం జరుగుతుందన్న కేటీఆర్

డీలిమిటేషన్ విధానంపై చెన్నై వేదికగా జరుగుతోన్న అఖిలపక్ష సమావేశం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ఈ సమావేశంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి , పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ మాజీ ఎంపీ వినోద్ పాల్గొనబోతున్నారు.

### దక్షిణాది రాష్ట్రాలకు విలువలేకుండా పోతుంది: కేటీఆర్

డీలిమిటేషన్ విధానంపై చెన్నై వేదికగా జరుగుతోన్న అఖిలపక్ష సమావేశం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి , పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ మాజీ ఎంపీ వినోద్ పాల్గొనబోతున్నారు.




## మైనర్ల జోలికొస్తే రౌడీషీట్



- పోలీసు ఉన్నతాధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష
- 'మైనర్లపై ఎవరు నేరాలకు పాల్పడినా రౌడీషీట్ ఓపెన్ చేయండి.
- ఇటీవల గన్నవరంలో మైనర్‌పై రేప్ కేసులో 8మంది నిందితుల్లో ఐదుగురు రౌడీషీటర్లున్నారు. మిగతా 2లో

# ‘కుంటల చుట్టూ ఆ మొక్కలు పెంచండి’

పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో ఉపాధి కూలీలతో కలిసి స్వయంగా గడ్డపార పట్టి గుంత తవ్వి సేద్యపు గుంత పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు.డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. నీటిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని వ్యవస్థలు పటిష్టం చేస్తున్నామని చెప్పారు. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేశామని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది. నీటి నిల్వ కోసం వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తామని అన్నారు.పల్లె పండుగ విజయానికి బలమైన అనుభవజ్ఞులైన సీఎం ఉండబట్టే సాధ్యమైంది. వంద మందికి పైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామన్నారు. అలాగే గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించామని తెలిపారు. కుంటల చుట్టూ అరటి, నిమ్మ, దానిమ్మ వంటి మొక్కలు పెంచితే.. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం ఉంటుంది. గత వైసీపీ హయాంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు.ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ఉపాధి హామీ కింద ఇప్పటి వరకు రూ.9.597 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో “గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం” అని పవన్ కళ్యాణ్ తెలిపారు. కష్ట సమయంలో బలంగా నిలబడి.. ఈ విజయం సాధించామని అన్నారు. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్టం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.ఆయన నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు జిల్లా పూడిచర్లలో పంట కుంట నిర్మాణానికి పవన్ భూమిపూజ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల పంట కుంటల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బలమైన, అనుభవజ్ఞులైన సీఎం ఉండబట్టే పల్లె పండుగ విజయవంతమైందన్నారు.‘‘గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం. కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుంది. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేశాం. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది. నీటిని నిల్వ చేసుకోగలిగితే ఎలాంటి సమస్య ఉండదు. వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం. ఉపాధిహామీ కింద ఇప్పటి వరకు రూ.9,597 కోట్లు ఖర్చు చేశాం. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం. వంద మందికిపైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించాం. విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాం” అని పవన్ అన్నారు.ఏపీ కష్టాల్లో ఉన్న సమయంలో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని... మొత్తం 175 సీట్లలో 164 సీట్లను కట్టబెట్టి ఘన విజయం అందించారని చెప్పారు. కూటమికి 21 ఎంపీ స్థానాలను కట్టబెట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రం బాగుండాలని చంద్రబాబు కోరుకుంటారని... చంద్రబాబే తనకు స్ఫూర్తి అని... ఆయన స్ఫూర్తితోనే తాను పని చేస్తున్నానని తెలిపారు. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమని... ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫామ్ పాండ్ నిర్మాణ పనులకు పవన్ భూమిపూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పల్లె పండుగ విజయవంతం కావడానికి చంద్రబాబే కారణమని పవన్ కితాబునిచ్చారు. రాయలసీమలో నీటి కష్టాలు ఎక్కువగా ఉండేవని చెప్పారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమలో లేదని అన్నారు. మే నెలలోపు లక్ష 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని... వర్షాల సమయంలో ఈ కుంటలన్నీ నిండితే ఒక టీఎంసీ నీళ్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్టు రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం బాగుండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని... ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు అప్పగించిన శాఖలన్నింటినీ బలోపేతం చేస్తున్నానని చెప్పారు.

ఒకేరోజు 13,326 గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామని అన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మంది ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4 వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని... ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగిందని పవన్ వెల్లడించారు. 100 మందికి పైగా జనాభా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామని చెప్పారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీటితో పాటు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు.‘తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తెలంగాణకు 42 పైసలు తిరిగొస్తున్నాయి. తమిళనాడుకు 26 పైసలు, కర్ణాటకకు 16 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోంది” అని రేవంత్‌రెడ్డి వివరించారు.‘‘రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉంది. లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలి. జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవు. ఇలా చేస్తే దక్షిణాది రాజకీయ వాణి కోల్పోతుంది. దక్షిణాదిని సెకండరీ సిటిజన్లుగా ఉత్తరాది మారుస్తుంది. జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను ఆమోదించొద్దని ఈ భేటీలో నిర్ణయం తీసుకున్నాం. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోం” అని రేవంత్ స్పష్టం చేశారు.

## అమెరికా నుంచి 5 లక్షల మంది బహిష్కరణ

సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో 5,30,000 మందికి పైగా తాత్కాలిక వలసదారుల హోదాను రద్దు చేస్తున్నట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సంచలన ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో వీరంతా అమెరికాను వీడాల్సి ఉంటుంది.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రోజుకో సంచలన నిర్ణయంతో ప్రపంచ దేశాలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఇప్పటికే టారిఫ్‌లు విధించే అంశంలో బిజీగా ఉన్న ట్రంప్ మరో బాంబు పేల్చారు. అమెరికాలో 5,30,000 మందికి పైగా తాత్కాలిక వలసదారుల హోదా రద్దుకు పెద్ద ప్లాన్ చేశారు. లక్షలాది మంది క్యూబన్లు, హైతియన్లు, నికరాగ్వా, వెనెజువెలా వలసదారులకు చట్టపరమైన రక్షణను రద్దు చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సంచలన ప్రకటన విడుదల చేసింది. ఇక, ఒక నెలలోనే వారిని బహిష్కరించే అవకాశం ఉంది.ఈ క్రమంలో హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం స్పందిస్తూ.. ఆర్థిక స్పాన్సర్లతో అక్టోబర్ 2022 నుండి అమెరికాకు చేరుకున్న ఈ నాలుగు దేశాల వలసదారులు అమెరికా నుంచి వెళ్లిపోవాల్సి ఉంది. అలాగే అమెరికాలో పని చేయడానికి రెండు సంవత్సరాల అనుమతులు పొందిన వారు ఏప్రిల్ 24 తర్వాత వారి చట్టపరమైన హోదాను కోల్పోతారని పేర్కొంది. దీంతో, అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో ఈ వలసదారులకు మంజూరు చేయబడిన రెండు సంవత్సరాల మానవతా పెరోల్ రద్దు కానుంది. కాగా, జో బైడెన్.. 2022లో వెనిజులా ప్రజల కోసం పెరోల్ ఎంట్రీ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2023లో దానిని విస్తరించారు. దీంతో, భారీ సంఖ్యలో వలసదారులు అమెరికాకు వచ్చారు. అయితే, మానవతా పెరోల్ కార్యక్రమం కింద అమెరికాకు వచ్చిన వారిపై ఈ కొత్త విధానం ప్రభావం చూపనుంది. వీరంతా ఇతరుల ఆర్థిక సహకారంతో అమెరికాకు వచ్చారని, రెండేళ్ల పాటు యూఎస్‌లో నివసించడానికి, పని చేయడానికి తాత్కాలిక అనుమతులు పొందారని హోమ్‌లాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోయెమ్ వెల్లడించారు. వీరు ఏప్రిల్ 24న లేదా ఫెడరల్ రిజిస్టర్‌లో నోటీసులు ప్రచురించిన 30 రోజుల తర్వాత అగ్రరాజ్యంలో ఉండేందుకు లభించిన లీగల్ స్టేటస్‌ను కోల్పోనున్నారని తెలిపారు.మానవతా పెరోల్‌ను విస్తృతంగా దుర్వినియోగం చేస్తున్నారని, దీనికి ముగింపు పలుకుతామని ట్రంప్ ఇదివరకే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ దిశగా తాజాగా అమెరికా సర్కారు చర్యలు చేపట్టింది. ఈ మానవతా పెరోల్ అనేది అమెరికాలో సుదీర్ఘకాలంగా ఉన్న వెసులుబాటు. యుద్ధం లేదా రాజకీయ అస్థిరత ఉన్న దేశాల ప్రజలు అమెరికాకు వచ్చి తాత్కాలికంగా నివాసం ఉండేందుకు వీలుగా అధ్యక్షుడు ఈ లీగల్ స్టేటస్‌ను కల్పిస్తారు. గతేడాది అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ దీని గురించి పలుమార్లు ప్రస్తావించారు. అక్రమ వలసదారులను బహిష్కరించడంతో పాటు కొందరు వలసదారులకు ఉన్న చట్టబద్ధమైన మార్గాలను కూడా ముగిస్తామని అప్పట్లో తెలిపారు.

## గాజాపై మళ్లీ విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

అంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఇజ్రాయెల్ మరోమారు వైమానిక దాడులకు పాల్పడింది. దాడుల్లో మహిళలు, చిన్నారులు సహా కనీసం 110 మంది ప్రాణాలు కోల్పోయారు. పెద్ద సంఖ్యలో గాయాలపాలయ్యారు. సరిహద్దులకు సమీపంలోని ఖాన్‌యూనిస్ నగర వెలుపల అబసన్ అల్%-% కబీర్ గ్రామంపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 16 మంది చనిపోయినట్లు అక్కడున్న యూరోపియన్ ఆస్పత్రి తెలిపింది.మృతుల్లో తండ్రి, అతడి ఏడుగురు కుమారులు ఉన్నారు. వీరితోపాటు దంపతులు, వారి కుమారుడు చనిపోగా నెలల చిన్నారి, ఇద్దరు వృద్ధ దంపతులు సురక్షితంగా బయటపడ్డారు. సరిహద్దులకు సమీపంలోని బెయిట్ లహియాపై జరిగిన మరో దాడిలో 19 మంది మృత్యువాతపడ్డారని ఇండోనేసియన్ ఆస్పత్రి వివరించింది. ఇప్పటికే తీవ్రంగా ధ్వంసమైన బెయిట్ లహియాలో తాజా దాడితో పరిస్థితులు మరింత భీతావహంగా మారాయని ఆరోగ్య విభాగం తెలిపింది.

## ట్రంప్‌తోనే తేల్చుకుంటా...

ఇంకా పాజిటివ్ స్టెప్ పడలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ ప్రత్యేక ఇంట్రెస్ట్ తో డీల్ చేస్తున్న ఇరు దేశాల 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం ఇంకా కొలిక్కి రాలేదు. దానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ నుంచి సరైన సమాధానం రాలేదు. కేవలం తాత్కాలికంగా ఆపడానికి మాత్రమే మంగళవారం నాడు ఒప్పుకున్న పుతిన్.. 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి మాత్రం ముందడుగు వేయడం లేదు. దీనికి శాశ్వత పరిష్కారం కావాలనే రష్యా అంటోంది. అదే పంతంతో కూర్చొని ఉంది. ఆ క్రమంలోనే తమ యుద్ధాన్ని కొనసాగించడానికే మొగ్గుచూపుతోంది.‘మీరు కోరుకునే మా ఇరుదేశాల 30 రోజుల శాంతి ఒప్పందం(కాల?్పుల విరమణ ఒప్పందం)తో ఎటువంటి ఉపయోగం లేదు. అది కేవలం ఉక్రెయిన్ ఆర్మీ కి కాస్త రిలాక్స్ కావడానికి మాత్రమే పనికొస్తుంది. మేము కోరుకునేది శాశ్వత శాంతి ఒప్పందం. రష్యా చట్టబద్ధమైన ప్రయోజనాలను” కాపాడే దీర్ఘకాలిక శాంతియుత పరిష్కారం కోసం రష్యా లక్ష్యంగా పెట్టుకుంది. మా తాపత్రయం అంతా దానిపైనే ఉంది. అంతే కానీ 30 రోజుల శాంతి ఒప్పందం వల్ల ఏమీ ప్రయోజనం ఉండదు’ అని అమెరికాకు ఇప్పటికే తేల్చిచెప్పింది రష్యా,

గంటల వ్యవధిలోనే ఎయిర్ స్ట్రైక్స్

గత రెండు రోజుల నుంచి చూస్తున్న పరిణామాల్ని బట్టి అమెరికా మధ్యవర్తిత్వం వహిస్తున్న 30 రోజుల శాంతి ఒప్పందంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దాన్ని రష్యా పెద్దగా పట్టించుకోవడం లేదు. మరి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ శాంతి చర్చలకు తాము రెడీ అంటున్నా రష్యా కవ్వింపు చర్యలతో బదులివ్వక తప్పడం లేదు. ఇరు దేశాల అధ్యక్షులు స్వల్ప కాలిక కాల్పుల విరమణకు ఒప్పుకున్న కొన్ని గంటల వ్యవధిలోనే ఇరు దేశాలు ఎయిర్ స్ట్రైక్స్ ను ప్రారంభించాయి. కేవలం మంగళవారం నాడు దాడులను ఆపడానికి ఏదో సూత్రప్రాయంగా ఒప్పుకున్న పుతిన్.. దానికి కట్టుబడలేదు. ఉక్రెయిన్ ఇంధన వనరులను దెబ్బ తీసే దిశగా ఎయిర్ స్ట్రైక్ జరిపింది రష్యా, పుతిన్ తాత్కాలికం?గా దాడులు ఆపుతానని ఫోన్ లో తనకు మాటిచ్చినట్లు ట్రంప్ ప్రకటించిన కాసేపటికే రష్యా దాడులకు దిగింది. అందుకు ఉక్రెయిన్ కూడా ధీటుగానే బదులిచ్చింది.

## డీలిమిటేషన్‌తో రాజకీయ అధికారాలను కోల్పోతాం

స్టాలిన్ మాట్లాడారు. జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు.‘‘డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుంది. ప్రస్తుతమున్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలి. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుంది. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతాం” అని స్టాలిన్ వ్యాఖ్యానించారు.

## ఎస్సీ వర్గీకరణ పై జగన్ వైఖరేంటో స్పష్టం చేయాలి

ఎస్సీ వర్గీకరణపై ఏపీ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చారిత్రక విజయమని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును గురువారం ప్రవేశ పెట్టగా.. ఈ బిల్లుకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాటానికి ఏపీ సీఎం చంద్రబాబు మొదటి నుంచి అండగా ఉన్నారని మందకృష్ణ మాదిగ తెలిపారు. మా ఉద్యమంలో న్యాయం ఉందనేందుకు ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనమన్నారు. ఎస్సీ వర్గీకరణకు కార్యకర్తలు ఎంతో పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు, జగన్ మధ్య చాలా తేడా ఉందని అన్నారు.మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉంటే ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదని మందకృష్ణ అన్నారు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకు వైఎస్ జగన్ మాకు అనుమతి ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఎస్సీ వర్గీకరణ పై తమ అభిప్రాయాన్ని వైసీపీ ఇంకా చెప్పలేదు. ఎస్సీ వర్గీకరణ పై జగన్ వైఖరేంటో స్పష్టం చేయాలని అన్నారు. దళితుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. సురేష్ ద్వారా జగన్ తన అభిప్రాయం చెప్పించారా అనే సందేహం వస్తోందని మందకృష్ణ మాదిగ అన్నారు. సీఎం చంద్రబాబు చతురత వల్లే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని మందకృష్ణ మాదిగ వ్యాఖ్యానించారు.

## మైనర్ల జోలికొస్తే రౌడీషీట్

అమరావతి : ‘మైనర్లపై ఎవరు నేరాలకు పాల్పడినా రౌడీషీట్ ఓపెన్ చేయండి. ఇటీవల గన్నవరంలో మైనర్‌పై రేప్ కేసులో 8మంది నిందితుల్లో ఐదుగురు రౌడీషీటర్లున్నారు. అటువంటి వారిపై ఉక్కుపాదం మోపండి’ అని పోలీసులకు హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఇతర పోలీసు ఉన్నతాధికారులతో మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం హోంమంత్రి సమీక్షించారు. మహిళలపై నేరాల తీరుతెన్నులు, కట్టడిపై జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు. మహిళలపై నేరాల కట్టడికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. సైబర్ నేరాల కట్టడికి అధునాతన టూల్స్ పయోగిస్తే.. ఈ సమస్యకు ఏపీ పోలీసు శాఖ నుంచే మెరుగైన పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. శాంతిభద్రతల ఏడీజీ మధుసూధన్ రెడ్డితోపాటు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌పై వారి మౌనం సరికాదు’

విభజిస్తే దక్షిణాదికి జరిగేది తీరని నష్టమేనని ఆమె తెలిపారు. సొమ్ము సౌత్ ది..సోకు నార్త్ ది అనే పరిస్థితి ఎదురు కాక తప్పదని ఆమె హెచ్చరించారు. డీలిమిటేషన్ పేరుతో లిమిటేషన్ ఫర్ సౌత్‌లా చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. ఈ క్రమంలో జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తానంటే అంగీకరించే ప్రసక్తే లేదని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత విధానంతో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 143 సీట్లకు పెరిగితే.. దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ లాంటి ప్రధాన రాష్ట్రాల్లో పెరిగే సీట్లు 49o41o54 = 144. ఇది కాదా వివక్ష చూపడం అంటే? అని షర్మిల ప్రశ్నించారు. యూపీ, బీహార్ రెండు రాష్ట్రాలు కలిపితే 222 సీట్లు పెరిగితే.. సౌత్ మొత్తం తిప్పి కొట్టిన 192 సీట్లకే పరిమితం. ఇది కాదా దక్షిణ భారత్‌కి జరిగే అన్యాయం? అని ఆమె నిలదీశారు. ఈ తరుణంలో సౌత్‌లో చేసే మొత్తం సీట్ల పెంపు, బిహార్, యూపీలోని సీట్ల పెంపు కన్నా తక్కువేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మాజీ సీఎం జగన్ మౌనంగా ఉండటం రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్లేనని వైఎస్ షర్మిల సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

డీలిమిటేషన్‌పై ఓ వైపు దక్షిణాది రాష్ట్రాల సమావేశం జరుగుతుండగా.. మరోవైపు ఇదే అంశంపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి , ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు. డీలిమిటేషన్‌లో అన్యాయం జరుగకుండా చూడాలని జగన్ కోరగా.. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం కాదని.. ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమని, జనాభా ప్రాతిపదికన పునర్విభజనను అంగీకరించే ప్రసక్తే లేదని వైఎస్ షర్మిల చెప్పుకొచ్చారు.డీలిమిటేషన్‌పై ప్రధాని నరేంద్ర మోదీకి (%ఞవీ చీఘీతీవఅఎతీు వీశీఎఱ%) జగన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల డీలిమిటేషన్‌లో అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఏ ఒక్క రాష్ట్రంలోనూ లోకసభ, రాజ్యసభ స్థానాలు తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ఆదేశం మేరకు డీఎంకే పార్టీ నాయకులకు వైఎస్‌ఆర్సీపీ పార్లమెంటరీ లీడర్ వి సుబ్బారెడ్డి లేఖ రాశారు. నియోజకవర్గాల పునర్విభజనలో ఫెయిర్ అండ్ బ్యాలెన్స్ విధానం ఆచరించాలని లేఖలో వెల్లడించారు.

సొమ్ము సౌత్ ది.. సోకు నార్త్ ది: వైఎస్ షర్మిల

జనాభా ప్రాతిపదికన సీట్లను విభజిస్తే దక్షిణాదికి జరిగేది తీరని నష్టమే అని వైఎస్ షర్మిల అన్నారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం ాదని.. ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమని అన్నారు. ఉత్తరాది ప్రాబల్యం మరింతగా పెరిగి.. సౌత్ రాష్ట్రాల ప్రాధాన్యతతో పనిలేకుండా పోతుందని తెలిపారు. సొమ్ము సౌత్ ది.. సోకు నార్త్ ది అనే పరిస్థితి ఎదురుకాక తప్పదని హెచ్చరించారు. డీలిమిటేషన్ పేరుతో లిమిటేషన్ ఫర్ సౌత్‌లా చేస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత విధానంతో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 143 సీట్లకు పెరిగితే.. దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ లాంటి ప్రధాన రాష్ట్రాల్లో పెరిగే సీట్లు 49o41o54 = 144 అని.. ఇది కాదా వివక్ష చూపడం అంటే అని ప్రశ్నించారు.

## చంద్రబాబుకి అలా చెప్పిన అధికారి ఎవరు?

ఘాటుగా బదులిచ్చారు. గతంలో మేము చేసిన తీర్మానం చంద్రబాబు ఓసారి చూడాలి. హిందువులను తప్ప ఇతరులకు ప్రవేశం లేదన్నది వైఎస్‌ఆర్ పాలనలో తీసుకున్నదే. కానీ ప్రచారం మాత్రం మీరు చేసుకుంటున్నారు. అలిపిరి వద్ద ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ, తుడా అనుమతులు ఇచ్చింది ఆయన పాలనలోనే అనే విషయం గుర్తించాలి.తిరుమలలో ఆధ్యాత్మికానికి.. పర్యాటకానికి ఎక్కడా పొంతన ఉండదు. 2014-19 టీడీపీ పాలనలో దేవలోక్ కు చంద్రబాబు అనుమతులు ఇచ్చారు. అదీ మా పాలనపై రుద్దుతున్నారు. హిందూ ధర్మంకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసానికి స్వామీజీలు, సన్యాసులు అంతా కదన రంగానికి కదలి వచ్చారు. ఆ కారణంగా భయపడే విరమించుకున్నారు. శ్రీవాణి ట్రస్ట్ టీడీపీ హయాంలోనే ఏర్పాటు చేశారు. కానీ, వైఎస్సార్‌సీపీ పాలనలో అత్యద్భుతంగా నిర్వహించాం. వేల కోట్ల రూపాయలు ఈ ట్రస్ట్ ద్వారానే జమ అయ్యాయి. టీటీడీ తరఫున దేశంలోని వివిధ ప్రాంతాల్లో వేంకటేశ్వర స్వామి ఆలయాలు నిర్మించాం. జగన్ పాలనలో 3,600 దేవాలయాలు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నిర్మాణం చేయించారు. ఇది చూసి ఓర్వలేక.. ట్రస్ట్ నిధులు దుర్వినియోగం అయ్యాయని అసత్యప్రచారాలకు దిగారు. విజిలెన్స్ విచారణ జరిపించారు. టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టగానే బీఆర్ నాయుడు ఆ ట్రస్ట్‌ను రద్దు చేస్తామని ప్రకటించారు. కానీ, విజిలెన్స్ రిపోర్ట్ సమర్థవంతంగా నిర్వహించిన్నట్లు వచ్చింది. దీంతో.. శ్రీవాణి ట్రస్ట్ గురించి మాట్లాడటం మానేశారు. తిరుమలలో తాగునీటి కొరత రాబోతోంది.. ఆలయం మూసేయాలని ఓ అధికారి తనతో చెప్పారని చంద్రబాబు అనడంపై భూమన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీతో ఆలయం మూసి వేస్తామని చెప్పిన అధికారి ఎవరు?. అధికారులు మూసేయాలి అనుకున్నారు.. అని ఎలా చెప్తారు?. 90 రోజుల్లో చర్యలు తీసుకోకుంటే .. వారిని అరెస్టు చేయిస్తామని హెచ్చరించడం ఏంటి?. ఏ చట్టంతో మీరు అధికారులు ను అరెస్టు చేస్తారు? భయపెడుతున్నారు?. తప్పు చేసే అధికారులు అధికారులు తప్పు చేస్తే, వారినీ సస్పెండ్ చేయాలి లేదంటే బదిలీ చేయాలి. కేవలం వేంకటేశ్వరస్వామిని వాడుకోవడానికి అధికారులను తెరపైకి తెస్తున్నారు. తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశాను. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నాను. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలి. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలి.

## డీలిమిటేషన్‌కు మేము వ్యతిరేకం



సీఎం స్టాలిన్ అధ్యక్షతన ఉదయం 10 గంటలకు ఐటీసీ చోళ హోటల్‌లో అఖిలపక్ష భేటీ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చెన్నైలో మీడియాతో మాట్లాడుతూ.. డీమిలిటేషన్ కు తాము పూర్తిగా వ్యతిరేకమని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్‌తో తీరని అన్యాయం జరగబోతోందని అన్నారు.ఇప్పడే రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఉంటేనే కేంద్రం నిధులు ఇస్తామంటోందని.. డీమిలిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాల మాటకు ఏమాత్రం విలువ లేకుండాపోయే ప్రమాదం ఉందన్నారు. డీలిమిటేషన్‌తో ఎలాంటి అన్యాయం జరగదని.. మాటల్లో బీజేపీ నేతలు చెప్పడం కాదని, దానికి ఒక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో 2.8 శాతం జనాభా ఉన్న తెలంగాణ దేశ జీడీపీలో 5.1 శాతం కాంట్రీబ్యూట్ చేస్తోందని అన్నారు. ఒకవేళ డీలిమిటేషన్‌తో ఎంపీ స్థానాలు తగ్గితే.. పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల వాయిస్ తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అన్నటి టాక్స్‌ల పేరుతో తెలంగాణ నుంచి రూపాయి తీసుకుని.. 25 పైసలు మాత్రమే చెల్లిస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌తో నిధుల పరంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర వివక్షకు గురయ్యే ప్రమాదం ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.డీలిమిటేషన్ పై కాసేపట్లో చెన్నైలో అఖిలపక్ష సమావేశం ప్రారంభంకానుంది. డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. చెన్నైలోని ఐటీసీ చోళ హోటల్ లో ఈ భేటీ కొనసాగనుంది. ఈ సమావేశానికి పలు రాష్ట్రాల సీఎంలు, కీలక నేతలు హాజరుకానున్నారు. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్... బీఆర్‌ఎస్ నుంచి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ సమావేశంలో పాల్గొననున్నారు. వీరంతా ఇప్పటికే చెన్నై చేరుకున్నారు. చెన్నైలో మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ... డీలిమిటేషన్ కు తాము పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకే నిధులు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెపుతోందని... డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం విలువలేకుండా పోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీ స్థానాలు భారీగా పెరుగుతాయని... అప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం ఎక్కువగా ఆధారపడాల్సిన అవసరం లేదని అన్నారు. దేశ జనాభాలో 2.8 శాతం జనాభా ఉన్న తెలంగాణ... దేశ జీడీపీలో 5.1 శాతం సమకూర్చుతోందని కేటీఆర్ చెప్పారు. ఇప్పటికే అన్ని ట్యాక్స్ ల పేరుతో తెలంగాణ నుంచి రూపాయి తీసుకుని... 25 పైసలు మాత్రమే తిరిగి ఇస్తోందని విమర్శించారు. డీలిమిటేషన్ తో నిధుల పరంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర వివక్షకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ‘మీరు వైఎస్ జగన్ దగ్గర ట్రైనింగ్ తీసుకోవాల్సిందే’



మాజీ మంత్రి పేర్నినాని. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలనపై నిప్పులు చెరిగిన పేర్ని నాని.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి వైఎస్ జగన్ దగ్గర ట్రైనింగ్ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు సూచించారు.‘ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే ఒక్క జగన్‌కే సాధ్యం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి చంద్రబాబు...ఆయన తొత్తు పవన్ కళ్యాణ్ ... జగన్ దగ్గర ట్రైనింగ్ తీసుకోవాల్సిందే. ఎ న్నికల ముందు సూపర్ సిక్స్ ..షణ్ముఖ వ్యూహం అని హామీలిచ్చారు. కూటమి ఎమ్మెల్యేలు స్క్రిప్ట్ లు వేసుకుని బ్రతకాల్సిందే. ఐదేళ్ల క్రితం మన బ్రతుక్కి వచ్చింది 23 సీట్లు కాదా?, రాష్ట్ర ప్రజలు మీకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు’ అని ధ్వజమెత్తారు పేర్ని నానివైఎస్సార్‌సీపీ నాయకుల అరెస్టుల వల్ల జనాల్లో జగన్ పరపతి ఏమీ తగ్గలేదని. అరెస్టులతో కూటమి నాయకులు మానసిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. రెడ్ బుక్ రాజ్యాంగం వైఎస్సార్‌సీపీ నాయకులను ఏమీ చేయలేదన్నారు. పోసాని కృష్ణమురళిపై ఏ ఆధారాలు లేకుండానే 18 కేసులు పెట్టి కూటమి ప్రభుత్వం వేధిస్తోందని మండిపడ్డారు పేర్ని నాని.

## వారిపై కఠినంగా ఉండాలి

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటనను ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖండించారు. ఈ ఘటనపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో రాష్ట్ర సచివాలయంలో సమీక్ష చేశారు. నిందితులపై కఠిన చర్యలకు ఆదేశించారు. భారతరత్న అంబేద్కర్‌ను అగౌరవపరిచేలా విగ్రహం పట్ల దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.ఈ ఘటనపై డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. ఈ ఘటనపై పూర్తి వివరాలను సీఎం చంద్రబాబుకు డీజీపీ తెలిపారు. ఈ ఘటనలో కుట్ర కోణాన్ని వెలికి తీయాల్సిందిగా డీజీపీని ఆదేశించారు. దీనిపై దర్యాప్తు ప్రారంభించినట్లు సీఎంకు డీజీపీ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఎంకు వివరించారు. వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా కుట్ర చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు కోరారు. పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే వారిపై నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# నూక్లియస్ జూనియర్ కళాశాల నందు పిడిఎస్ యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): పట్టణ పరిధిలోని న్యూక్లియస్ జూనియర్ కాలేజ్ నందు పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంబాబు, న్యూ డెమోక్రసీ కార్యదర్శి శంకర్ ల ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల 94 వ వర్ధంతి సందర్భంగా దేశంలో జరుగుతున్న మత విద్వేష, ఉన్మాద దాడులకు వ్యతిరేక పోరాడాలన్నారు వలస పాలకుల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడుతూ భారతీయ సమాజానికి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో నిద్రపోయినారు అని పేర్కొన్నారు.25 సంవత్సరాలలోనే ఉరికొయ్యలపై ఊయలలూగి చెరసాలలను హేళన చేసి అమరత్వం పొందిన వీరులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులు నేటి తరానికి స్ఫూర్తి కావాలని అన్నారు. భారతీయ సమాజాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతల్లో మతం ఒకటి అంటూ మతంపై భగత్ సింగ్ స్పష్టమైన వైఖరితో ఉన్నాడని వారు అన్నారు. ప్రజల అజ్ఞానాన్ని మూఢనమ్మకాలని పాలకులు తమ ప్రయోజనాలకు అనుగుణంగా ఎలా ఉపయోగించుకుంటారో వివరిస్తూ అన్ని మతాల సారం అంతిమంగా దోపిడీ పాలకవర్గాలకు ఉపయోగపడేదేనని కుండబద్దలు కొట్టినట్లు ప్రజలకు భగత్ సింగ్ విడమర్చి చెప్పాడని వారు తెలిపారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మతతత్వ విధానమేనని దేశంలో మతవిద్వేషాలను పెంచి పోషిస్తూ ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపుతూ ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తూన్నారు. తిరిగి భగత్ సింగ్ కు నిజమైన వారసులం మేమే అంటూ ముందు వరసలోకి వస్తున్న పచ్చి అభివృద్ధినిరోధకుల మత తత్వశక్తుల పన్నాగాలను తిప్పికొట్టేందుకు నేటి విద్యార్థి యువతరం ముందుకు రావాలన్నారు. ఆస్ఫూర్తితోనే జరిగే భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల వర్ధంతి సభలలో విద్యార్థి-యువతరం పెద్ద సంఖ్యలో కదిలి వచ్చి ఈ ప్రభుత్వానికి బుద్ధి వంచెల చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూక్లియస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి,సురేష్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్, ప్రకాష్,విద్యార్థులు పవన్, అరవింద్,శివ,పాల్గొన్నారు.

## క్రైస్తవ పాస్టర్లకు ప్రతినెల 5000 రూపాయలు గౌరవ వేతనాలు ఇచ్చేందుకు సిద్ధం ముఖ్యమంత్రికి ధన్యవాదాలు ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



(శుభోదయం న్యూస్) : ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 8427 మంది క్రైస్తవ పాస్టర్ల కు ప్రతి నెలా 5 వేల రూపాయల గౌరవ వేతనాన్ని ఇచ్చేందుకు రూ.128.82 కోట్లు విడుదల చేసినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## పొన్నూరులో వరుస చోరీలపై క్లూస్ టీం విచారణ





శుభోదయం న్యూస్: గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున వరుసగా నాలుగు చోరీలు జరిగాయి. ఈ నేపథ్యంలో పట్టణ సీఐ రవి కిరణ్ నేతృత్వంలో గుంటూరు క్లూస్ టీం చోరీలు జరిగిన దుకాణాల్లో విచారణ చేపట్టింది. ప్రతి షాపును క్షుణ్ణంగా పరిశీలించి వేలిముద్రలు సేకరిస్తున్నారు. అంతర్ జిల్లా దొంగల ముఠా నా.అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. వరుస చోరీలు చేసిన దొంగలను త్వరలో పట్టుకుంటామని సీఐ రవి కిరణ్ తెలిపారు.

## మహా ఉద్యమ నేత శ్రీధర్ అన్న మన మధ్య లేకపోవడం బాధాకరం ఉప్పాల మురళి గౌడ్



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: అనేక ఉద్యమాల్లో పాల్గొని మకుటం లేని మహారాజుగా నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన శ్రీధర్ అన్న మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఉద్యమాల్లో పలు సంఘాలకు మద్దతుగా పిలిస్తే పలికే మహోన్నతమైన మహా నేత శ్రీధర్ అన్న ఏలోకానున్న చల్లగా ఉండాలని కుల సంఘ నేతలు పలు పార్టీ నేతలు మహానేతకు ఘన నివాళులర్పించారు జోహార్ శ్రీధర్ అన్న కి జోహార్:

## మత సామరస్యానికి పత్రీక ఇఫ్తార్ విందు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఆహ్వానించిన... షేక్ షంషూర్, షేక్ హాజీ గౌస్



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయ మతసామరస్యానికి పత్రిక షేక్ షంషూర్ హాజీ గౌస్ అన్నారు పామూరు పట్టణంలో టిడిపి నాయకులు షంషూర్, హాజీ గౌస్ ఆధ్వర్యంలో పామూరు పట్టణంలో పాత స్టేట్ బ్యాంక్ రోడ్లో వారి నివాసంలో రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం ల కోసం ఈనెల 26వ తేదీ బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని ఈ ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆహ్వానించడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ



అధ్యక్షులు ఖాజా రహమతుల్లా, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మౌలాలి, కావేరి రసూల్, ఆర్ఆర్ రఫీ, ఫత్తు మస్తాన్, మాచర్ల రహిమాన్, పులి నాయబ్ రసూల్, ఖాదర్, అస్లిం, మరియు టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



వెంకటగిరి, నియోజకవర్గం ఇన్చార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో సందీప్ ఆర్థో అండ్ మైండ్ కేర్ హాస్పిటల్స్ డాక్టర్ సందీప్ యాదవ్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రనాయుడు. ఈ సందర్భంగా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ డక్కిలి మండల ప్రజలకు సందీప్ ఆర్థో అండ్ మైండ్ కేర్ హాస్పిటల్ డాక్టర్ సందీప్ యాదవ్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యం తో పాటు ఉచిత మందులను అందించడం చాలా అభినందించవలసిన విషయం అన్నారు. మీ హాస్పిటల్స్ తరుపున నిరుపేదలకు రాయతితో కూడిన వైద్యం అందించాలని కోరారు. అనంతరం డాక్టర్ సందీప్ యాదవ్ మాట్లాడుతూ డక్కిలి మండలంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి సహకరించిన టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు సహాయ సహకారాలు అందించినందుకు ధన్యవాదములు తెలిపారు.మా సందీప్ ఆర్థో అండ్ మైండ్ కేర్ హాస్పిటల్స్ నందు పేదలకు ప్రతి గురువారం ఉచితంగా వైద్యం మందులు ఇవ్వడం జరుగుతుందని.. మన హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పోకూరు రమేష్ నాయుడు , స్కూల్ కమిటీ ప్రెసిడెంట్ దందోలు వెంకట రమణ రెడ్డి, యువ నాయకులు పీపీ చౌదరి, దందోలు పెంచల రెడ్డిడక్కిలి సునీల్ రెడ్డి, దందోలు పెంచల రెడ్డి (డిపి),గోనుపల్లి వెంకటాద్రిదందోలు రత్నకర్ రెడ్డిపొట్టేళ్ల శ్రీనివాసులుడక్కిలి శంకర్ రెడ్డిసర్వేపల్లి రత్నయ్యమామూడూరు రమేష్భారతల వెంకట రమణ మొదలగువారు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి బలోపేతంకు కృషి చేయండి... కార్యకర్తలకు నాయకులకు నేదురుమల్లి దిశా నిర్దేశం



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్): వెంకటగిరి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ బలోపేతంకు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. వెంకటగిరి పట్టణంలోని నేదురుమల్లి నివాసంకు వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిఆదివారం నివాసంకు చేరుకోవడంతో వెంకటగిరి పట్టణ, మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో నివాసం వద్దకు చేరుకున్నారు. ప్రస్తుత రాజకీయలను గురించి సమీక్షిస్తున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు పార్టీ మరింత అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ దిశగా ప్రతి ఒక్కరు చైతన్యవంతం అవ్వాలని సూచించారు.

## కేంద్ర పారిశ్రామిక భద్రతాదళానికి 55 వసంతాలు





(శుభోదయం న్యూస్) బిట్రగుంట: కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం55 వసంతాలు పూర్తిచేసుకుని,56వ వసంతంలోప్రవేశించిందని సిఐఎస్ఎఫ్ డిప్యూటీకమాండెంట్ వినీత్ కుమార్ ఆదివారం బోగోలులోఅన్నాడు. ఈనెలఏడవ తేదీవెస్ట్ బెంగాల్ లోనిబక్కలి నుండితమిళనాడులోని కన్యాకుమారివరకునిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీబోగోలుకువచ్చిన సందర్భంగా ఆయనమీడియాతోమాట్లాడారు. మనదేశంలోప్రభుత్వమరియు ప్రైవేటుపారిశ్రామికభద్రతదృశ్య, కేంద్రప్రభుత్వం1969లోకేంద్ర పారిశ్రామికభద్రతాదళాన్ని ఏర్పాటుచేయడంజరిగిందని, ఇప్పటివరకుసుమారురెండు లక్షలకుపైగాసిబ్బందిదేశం నలుమూలలసేవలందిస్తూ, దేశంలోని25రాష్ట్రాలలో358 యూనిట్లుగావిస్తరించిందన్నారు. సిఐఎస్ఎఫ్ ఏర్పాటుచేసి55 వసంతాలుపూర్తయినసందర్భంగా "సురక్షితతీరంసమృద్ధిభారత్" పేరుతోఆరువేలకిలోమీటర్లమేర సముద్రతీరప్రాంతంగుండాసైకిల్ ర్యాలీప్రారంభించామని, ఆంధ్రప్రదేశ్ లోఈనెల15నుండి24 వరకుసోంపేట,శ్రీకాకుళం, విశాఖపట్నం,అన్నవరం, అమలాపురం,మచిలీపట్నం, చీరాల,ఒంగోలు,కావలి నాయుడుపేటమీదగా కన్యాకుమారివరకుర్యాలీ కొనసాగుతుందన్నారు. పై కార్యక్రమంలోఆయనతోపాటు సిఐఎస్ఎఫ్ మీడియాకోఆర్డినేటర్ సింహాద్రితదితరులుఉన్నారు.

## భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ వారి ఆశయాలను సాధిద్దాం



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): స్వతంత్ర సమరయోధులు 23 సంవత్సరాలకి ప్రాణాల అర్పించి స్వతంత్ర ఉద్యమకారులు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94 వర్ధంతి సందర్భంగా ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి %ూ×ాఖీ% రాష్ట్ర మాజీ నాయకులు శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా %ూ×ాఖీ% మాజీ నాయకులు,%ూ×ాఖీ% జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ , %ూ×ఖీ% నంద్యాల పట్టణ కార్యదర్శి విష్ణు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ సందర్భంగా వారి త్యాగని స్మరించుకుందామని, భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు, అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు, యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రవీన్, అస్లాం మహేష్,విష్ణువర్ధన్, రోహిత్, రాము, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్తున్న "సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ "సైక్లిస్ట్ లకు" ఘనస్వాగతం పలికిన కావలి ప్రజానీకం



(శుభోదయం న్యూస్) కావలి:సిఐయస్ఎఫ్ కోస్టల్ సైక్లోథాన్ బాపట్ల జిల్లాచీరాలనుండి ప్రయాణించికావలిచేరుకుని ఆదివారంతిరుగుప్రయాణంలోని సైక్లిస్టలకు స్థానికప్రముఖులు,పాఠశాల విద్యార్థులు,ప్రజలుపుష్పవర్షం కురిపిస్తూఘనవీడ్కోలు పలికారు.ఈ కోస్టల్ సైక్లోథాన్ ఇప్పటివరకు బక్కఖాలి (పశ్చిమ బెంగాల్) నుండిచీరాలవరకు 1,751 కిమీప్రయాణాన్ని పూర్తిచేసింది. భారతదేశం అంతటా విస్తరించిఉన్నతీరరేఖనుఅనుసరిస్తూ 6000కి.మీకొనసాగుతోంది. ఈప్రత్యేకకార్యక్రమానికికావలి డీఎస్పీ పి శ్రీధర్ ముఖ్య అతిథులుగాహాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని దిగ్గజఅధికారులపర్యవేక్షణలోనిర్వహించారు .శ్రంజీత్, సీనియర్ కమాండెంట్,సిఐయస్ ఎఫ్ యూనిట్,శ్రీహరికోటవిక్రమ్ సింగ్, అసిస్టెంట్ కమాండెంట్,సిఐయస్ ఎఫ్ యూ నిట్ , శ్రీహరికోటవినీత్ కుమార్ ప్రభాకర్, డిప్యూటీ కమాండెంట్,సిఐయస్ ఎఫ్ యూనిట్ సింహాద్రికార్యక్రమంలో సిఐయస్ ఎఫ్ దేశభద్రతకు అందిస్తున్నఅమూల్యసేవలను ప్రజలుగౌరవించారు.జాతీయ భద్రత మరియుకమ్యూనిటీ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకుఈసైక్లోథాన్ యొక్కప్రాముఖ్యతనుఅతిథులు వివరించారు.దేశభక్తి గీతాలుమరియు,నృత్య ప్రదర్శనలువిశేషంగా అలరించాయి. అతిథులుసిఐయస్ ఎఫ్ ఈగొప్ప కార్యక్రమాన్నిచేపట్టినందుకు అభినందనలుతెలియజేశారుసైక్లిస్టలుపూరీ,సోంపేట,శ్రీకాకుళం, విశాఖపట్నం,అన్నవరం, అమలాపురం,మచిలీపట్నం, చీరాలవంటిప్రధానతీర ప్రాంతాలనుదాటి,ఆదివారం కావలిప్రజలలోసముద్రభద్రత,తీర రక్షణమరియువిపత్తునిర్వహణపై అవగాహనకల్పించారు. తరువాతతమిళనాడులోని కన్యాకుమారికి బయలుదేరారు.సిఐయస్ ఎఫ్ తన 56వవార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, "సురక్షితతట్ - సమృద్ధ్ భారత్" (సురక్షిత తీరాలు - సమృద్ధి భారతం) అనే థీమ్తో ఈ సైకిల్ ర్యాలీని నిర్వహిస్తోంది. ఈ ర్యాలీ భారత తీర ప్రాంతాన్ని పూర్తిగా కవచించే తొలి సైకిల్ ర్యాలీ కానుంది.ఈ ర్యాలీ 07 మార్చి 2025 న కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ అమిత్ షా గారి చేతుల మీదుగావర్చువల్గాప్రారంభమైంది. భారతదేశ ప్రధాన నౌకాశ్రయాలను రక్షించడంలో సిఐయస్ ఎఫ్ కీలకభూమిక పోషిస్తుందనిఇదిమరోసారి రుజువుచేసింది. ప్రజలనుకోస్టల్ భద్రతపైమరింతఅవగాహన కల్పించడంమరియు సిఐయస్ ఎఫ్ పాత్రనుప్రజలకు తెలియజేయడంఈకార్యక్రమం యొక్కప్రధానఉద్దేశ్యం.కోస్తా ప్రాంతప్రజలలో జాతీయభద్రతపై అవగాహనపెంచడం,అక్రమ రవాణా (ప్రత్యేకించి డ్రగ్స్, ఆయుధాలు, పేలుడు పదార్థాలు) ప్రమాదాలను తెలియజేయడం,మరియు స్థానిక సముదాయాలు - భద్రతాసంస్థల మధ్యసమన్వయాన్ని మెరుగుపరచడంఈర్యాలీ లక్ష్యాలలోభాగంగాఉంది.ఈ సందర్భంగాయువతకుడ్రగ్స్ ప్రభావం,మరియుసముద్రరక్షణ ప్రాముఖ్యతగురించి వివరించనున్నారు.భారతదేశవ్యాప్తంగా వర్చువల్ ర్యాలీ ద్వారా ప్రజలుకూడా ఈయాత్రలోభాగం కావచ్చు.

## రామలింగయ్య పల్లిలో ముగిసిన క్రికెట్ పోటీలు..





తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): సర్దార్ భగత్ సింగ్ 94 వర్ధంతి సందర్భంగా రామలింగయ్య పల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎ ా ం ం ద ౕ టి బ వ ూ వ ం తి గా కడమకుంట్ల టీం, రెండవ బహుమతిగా రామలింగయ్య పల్లె టీం గెలుపొందడం జరిగింది.ఈ బహుమతులను మొదటి బహుమతి శ్రీరామ హాస్పిటల్ అధినేత నీలకంఠం రు. 10 వేలు, రెండవ బహుమతి నాయకులు రు 6000 రూపాయలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అఖిల భారత యువజన సమైక్య వైఎఫ్ మండలం కార్యదర్శి కామ్రేడ్ వినోదు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీరామ అధినేత నీలకంఠం, హెచ్ఎం రవీంద్ర నాయక్, పి ఈ టి ల సంఘం జిల్లా అధ్యక్షులు చందు నాయక్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రోల్లపాడు వెంకటేష్, సిపిఐ కార్యదర్శి నబీ సాహెబ్, రాతన బాబా,వీఆర్ఏ సూర్యనారాయణ,రెండు రోజులపాటు ఆర్గనైజర్ గా వ్యవహరించిన శిక్షావలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సనాతన ధర్మం పేరుతో ఆర్ఎస్ఎస్ భావాలని ప్రజలపై యువతపై బలవంతన రుద్దడానికి మన రాష్ట్రంలో ఒక పిచ్చోడు బయలుదేరాడని బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న వీరుల చరిత్రని మరుగున పడే పద్ధతిలో వ్యవహరిస్తున్నాడని, దీన్ని యువత ఎప్పటికప్పుడు గమనించాలని ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి యువత ముందడుగు వేయాలని సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జొన్నగిరిలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..





తుగ్గలి మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): తుగ్గలి మండలం పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ ఆవరణంలో ఆదివారము 1982- 87 బ్యాచ్ కి చెందిన పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ఆదివారం



ఘనంగా నిర్వహించారు. 38 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు కలయికతో ఆనందోత్సవాల మధ్య నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పూర్వ విద్యార్థుల గురువులకు సన్మానాలను చేయడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982 - 87 సంవత్సరములు పదవ తరగతి పూర్తి చేసుకుని వివిధ రంగాల్లో స్థిరపడ్డామని, అయినా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జొన్నగిరి పాఠశాల తమకు విద్యను అందించిందని అటువంటి పాఠశాలను ఎన్నటికీ మరవలేమన్నారు. తాము చదివిన పాఠశాలకు ఏది విధంగా సహాయపడతామని పూర్వపు విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## బి వి ఎస్ యూత్ ఆధ్వర్యంలో తుగ్గలిలో ప్రారంభం అయిన క్రికెట్ పోటీలు.... ప్రారంభించిన హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి విగ్రహం ప్రతిష్ట సందర్భంగా మండల కేంద్ర మైన తుగ్గలిలో బివిఎస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను తుగ్గలి హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీర ఉల్లాశానికి ఎంత గానో ఉపయోగం పడుతుందాన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఆడాలన్నారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ ఆంజనేయులు, యువకులు పాల్గొన్నారు.

# బోగోలులో ఉల్లాస భ్యాసకులకు రాతపరీక్ష



(శుభోదయంన్యూస్) బిట్రగుంట: శ్రీపొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లా వయోజనవిద్యాశాఖఉల్లాస్ అభ్యాసకులకుఆదివారంబోగోలు మండలమండలంలో అక్షరాస్యత మరియుసంఖ్యాఅంచనా పరీక్ష నిర్వహించినట్లు డి ఆర్ డి ఏ ఏపి ఎంబచ్చునవీన్ తెలిపాడు.జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఉల్లాస్ కార్యక్రమంఅమల్లోభాగంగా వివో ఏలు,టీచర్లద్వారావయోజనులకు అక్షరాస్య



కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించడం జరిగిందన్నారు.వయోజన విద్యాశాఖ,ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశానుసారం అభ్యాసకులందరికీఆదివారం ఉదయంపదిగంటలనుండి సాయంత్రంఐదుగంటలవరకు ప్రాథమికఅక్షరాస్యతమరియు సంఖ్యాఅంచనాపరీక్షను నిర్వహించినట్లుఆయన తెలిపాడు.పైకార్యక్రమంలో మండలంలోని సీసీలు, అంగన్వాడిటీచర్లు,వివోఏలు తదితరులుపాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ కి రానున్న
## కందుకూరి నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు



లింగసముద్రం కే సురేష్ (శుభోదయం న్యూస్): సోమవారం కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఈ ప్రజా దర్బార్‌కు ముఖ్య అతిథిగా హాజరవుతారు. అన్ని శాఖల అధికారులు కూడా పాల్గొననున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రస్తావించి పరిష్కారం పొందేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. స్థలం: ఆఫీస్, లింగసముద్రం సమయం: ఉదయం 11:00 గంటలుసమస్యల పరిష్కారం కోరేవారు అర్జీ జెరాక్స్ కాపీ, ఆధార్ కార్డు, సెల్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలి.

## కోడిపందెం స్తావరాలపై పోలీసులు మెరుపుదాడి



శుభోదయం న్యూస్ బిట్రగుంట: బోగోలు మండలం జువ్వలదిన్నెలో నిర్వహిస్తున్న కోడిపందాలస్థావరాలపైఆదివారంబిట్రగుంటఎస్సై భోజ్యానాయక్ తనసిబ్బందితోకలిసి మెరుపుదాడిచేసి రెండుపందెం కోళ్లను, నాలుగుమోటారుబైకులనుస్వాధీనపరుచుకున్నాడు.పందెం రాయుళు ్లతమరాకనుగమనించిపరారయ్యారన్నారు.మండలంలో ఎలాంటిఅసాంఘి కకార్యక్రమాలకుపాల్పడినా,జూదం, అక్రమసార, మత్తుపదార్థాలవిక్రయంలాంటిచర్యలకుపాల్పడితే కఠినచర్యలు తప్పవనిహెచ్చరించాడు.

## జై భీం ర్యాలీని విజయ వంతం చేయండి
## బహుజనం చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్) : భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో పెనుకొండ లో నిర్వహించే జై భీమ్ ర్యాలీని విజయవంతం చేయాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తులుపునిచ్చారు.ఆదివారం పెనుకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ ,బిసివి బృందం తో కలిసి పత్రికా విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో త్రిపుర రిసార్ట్ అధినేత డాక్టర్ గోపీనాథ్, మాది ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 సోమవారము రోజున పెనుకొండ పట్టనసమీపములోని వైజంక్షన్ నుండి జై భీమ్ ర్యాలీ ఉదయం 9-30గంటలకు ప్రారంభం అవుతుందని ఈర్యాలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందని కావున ఈకార్యక్రమంలో బహుజనులు అందరు వేలాదిగా పాల్గొని రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ కు ఘననివాలులు అర్పించాలని,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఈకార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి రవి,త్రిపురరీసార్టు అధినేత డాక్టర్ గోపీనాథ్ , బిసివీ సభ్యులు,రామంజప్ప, బాబు, ఆంద్రూసు,తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక నేరాల నుండి
## పిల్లలకు రక్షణ కల్పించుట అందరి బాధ్యత
## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ది ప్రొటెక్షన్ అఫ్ చిల్డ్రన్ ఫ్రొం సెక్సువల్ ఆఫన్స్ చట్టముపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో నిన్న ఆదివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఒంగోలు వారి ఆధ్వర్యంలో పాకల గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఏ భారతి ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలలపై జరిగే నేరాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలపై తప్పు చేసిన వారికి శిక్ష పడినచో నేర ఆలోచన ఉన్నవారు భయపడతారన్నారు.అదేవిధంగా గ్రామస్థాయిలలో పిల్లల విషయంలో తప్పు చేసిన వారిని తప్పకుండా పోలీసు వారికి ఫిర్యాదు చేయాలి, అంతేగాని గ్రామ పంచాయతీ పెద్దల సమక్షంలో సెటిల్మెంటు నిర్వహించి నేరస్తుని విడిచిపెట్టకూడదన్నారు.వయసుకు వచ్చిన బాలికలకు పెళ్లి చేస్తే తమ బాధ్యత తీరిపోతుంది అని తల్లిదండ్రులు భావించవద్దని, కుటుంబంలో ఆడపిల్లలు చదువుకొని ఉద్యోగం చేస్తూ లేదా స్వతంత్రంగా జీవనోపాధి కల్పించుకోవడం వలన ఆర్థిక స్వావలంబన ఏర్పడుతుందన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి హేమలత ఫోక్సో చట్టము పరిధిలో నేరస్తులకి విధించే శిక్షలను వివరిస్తూ 12 సంవత్సరాల లోపు పిల్లలపై జరిగే నేరాలకు కనీసం 20 సంవత్సరాలు జైలు శిక్షతో పాటుగా జరిమానా విధించబడుతుందన్నారు.జిల్లాస్థాయిలో ప్రత్యేక ఫోక్సో కోర్టు ఉంటుందని, బాధిత బాలలకు వారి మనసు నొచ్చుకోకుండా కుటుంబ వాతావరణం కల్పించి సున్నితంగా విచారిస్తారని తెలియజేశారు.తల్లిదండ్రులు పరువు ప్రతిష్ట దృష్టిలో పెట్టుకొని బాల బాలికలకు జరిగిన అన్యాయాలను గోప్యంగా ఉంచొద్దని, నేరస్థుడికి శిక్ష పడేలా చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.కార్యక్రమానికి మండల తాసిల్దార్ రవి అధ్యక్షత వహించగా కార్యక్రమంలోన్యాయమూర్తులు బాలాజీ, నిఖిల్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్, న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు




# చలి వేంద్రం ప్రారంభం



దోర్నాల మండలం రిపోర్టర్– ఆవులయ్య ( శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం ఆదివారం ఉదయం దోర్నాల మండలం,చిన్న దోర్నాల అడ్డరోడ్ దగ్గర సెంట్రల్



చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్ ఆధ్వర్యంలో చలివేంద్రము ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన దోర్నాల మండల వైయస్సార్సీపి కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ యాక్టివ్ సింగా ప్రసాదు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ చాట్ల గంగయ్య, పాస్టర్ సింగా ఏసన్న, ముండ్ల చిన్నకోటయ్య, మంద నాగేష్ తదితర పాస్టర్లు, సంఘస్తులు, యవనస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రైతులకు అందుబాటులో
## కందులు మరియు శనగ కొనుగోలు కేంద్రాలు



దోర్నాల మండల రిపోర్టర్– ఆవులయ్య (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలోని తేదీ: 23.03.2025 రైతులకు అందుబాటులో కందులు మరియు శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది రైతులకు తెలియజేయునది ఏమనగా 2024-25 ఖరీఫ్ మరియు రబీ కాలాలలో సాగు చేసి కంది మరియు శనగ పంట లను ప్రభుత్వం ద్వారా గిట్టుబాటు ధరలకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ తెలిపారు.కంది మద్దతు ధర రూ :7550/క్వింటా, శనగ మద్దతు ధర రూ :5650/క్వింటా.కావున రైతులు మద్దతు ధర కు అమ్ము కో దల చిన వారు తమ తమ గ్రామ లలోని రైతు సేవా కేంద్రాలవద్ద నందు రిజిస్ట్రేషన్ చేపించు కొని మన మండలానికి కేటాయించి న ల వద్ద విత్తనాలను అమ్ముకోవచ్చని తెలియజేయడము జరిగింది.డి. జవహర్ లాల్ నాయక్ మండల వ్యవసాయ అధికారి,దోర్నాల.

## గత అయిదేళ్లలో లేని
## అభివృద్ధి ఎనిమిది నెలల్లో : మంత్రి సవితమ్మ



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోధయం న్యూస్): గత ప్రభుత్వం అయిదేళ్లలో చేయని అభివృద్ధి పనులను ఎనిమిది నెలల్లో చేసి చూపించాం. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ముందుకెళుతున్నామని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ అన్నారు. సోమందేపల్లి లో 1కోటి 50 లక్షలతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను మంత్రి సవితమ్మ ప్రారంభించారు . స్నేహలత నగర్ నందు 30 లక్షల రూపాయలతో, ద్వారకా నగర్ నందు 29 లక్షల రూపాయలతో, సప్తగిరి మరియు సాయి నగర్ కాలనీ నందు 40 లక్షల రూపాయలతో, గీతా నగర్ నందు 20 లక్షల రూపాయలతో నల్గొండరాయునిపల్లి నందు 20 లక్షల రూపాయల నిధులతో పూర్తిచేసిన సిసి రోడ్లు మరియు డ్రైనేజీలను మంత్రి సవితమ్మ ఆదివారం ప్రారంభించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతు అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని,ఓ వైపు అమరావతి పునః నిర్మాణం చేపడుతునే,మరో వైపు పోలవరం నిర్మాణ పనులు వేగవంతం చేసామని,గత పాలకుల పాలనతో అభివృద్ధి ఆగిన ఆంధ్రప్రదేశ్ లో మళ్ళి అభివృద్ధి జరుగుతోందంటే అది మా



నాయకుడు చంద్రబాబు ఘనతే అన్నారు.పని చేసాము కాబట్టే ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలికారన్నారు,త్వరలో మరో 50 లక్షలతో మరిన్ని అభిర్ధృద్ది పనులు సోమందేపల్లిలో మొదలు పెడతామన్నారు.సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఇప్పటికే ఉచిత ఇసుకను అమలు చేశామని ,అన్నా క్యాంటీన్ లు ప్రారభించామని తెలిపారు.త్వరలో తల్లికి వందనం తోపాటు అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని తెలిపారు.. చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం .ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం,యువగళం పాద యాత్రలో నేతన్నలకు నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు 200 యూనిట్లు,పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు ఉచిత కరెంటు జీఓ ఇటీవల అసెంబ్లీలో విడుదల చేసిన సందర్భంగా,సోమందేపల్లి మండల కేంద్రంలోని స్నేహలతానగర్ లో మంత్రి సవిత సమక్షంలో,చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. చేనేతలు,మరమగ్గాల యజమానులు,మాస్టర్ వీవర్స్,ఇచ్చిన మాట నేరవేర్చినందుకు సియం చంద్రబాబుకు,మంత్రి లోకేష్ కు,మంత్రి సవితకు చేనేతలు,మరమగ్గాల యజమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమందేపల్లి మండలం కేంద్రంఒక క్లస్టర్ కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎర్రగొండపాలెంలో వేణుగోపాల స్వామికి
## హైదరాబాదు వాసి వెండి కిరీటం బహుకరించినారు



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ఎర్రగొండపాలెండపాలెం పట్టణంలో మిల్లంపల్లి గ్రామంనందు వెలసి ఉన్న వేణుగోపాల స్వామి వారికి హైదరాబాద్ వాస్తవ్యులు సిద్ది వెంకటేశ్వర్ రెడ్డి గారు వారి సతీమణి అరుణమ్మ గారు స్వామివారికి పూజా కార్యక్రమంలో నిర్వహించి వెండి కిరీటం కానుకగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త ఎక్కలి భాగ్య రావు గారు ఎక్కలి బాల వెంకటేశ్వర్లు గారు శివకుమార్ గారు గూడ వెంకట రెడ్డి గారు గూడ ఈశ్వర్ రెడ్డి గారు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య గారు ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్ట పోతులవెంకటేశ్వర్లు గారు జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య గారు గౌరవ అధ్యక్షులు బంగ్లా సుబ్బయ్య గారు సూరే శ్రీనివాసులు గారు సూ రే వెంకట స్వామి గారు మండల వెంకటేశ్వర్లు గారు అధికార ప్రతినిధి ముటుకూరు వెంకటేశ్వర్లు గారు ఆలయకమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది.

# మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వారికి కౌన్సిలింగ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎ ఎస్పీ మంద. జావళి సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా సూచనలతో నేడు నంద్యాల ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు.జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ(మోటర్ వాహన చట్టం నిబంధనల) ఎంవీ యాక్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు 17 మంది మైనర్ డ్రైవింగ్ చేస్తున్న యువకులను గుర్తించి వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ....ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ప్రయాణికులను రవాణా చేస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకండి. యువకులు అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు.మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సురక్షితంగా గమ్యాలను చేరుకోవాలన్నారు. ??మైనర్లు వాహనాలు నడపరాదని తల్లితండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించాలి.మద్యం సేవించి వాహనాలు నడపరాదు, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు, పరిమితికి మించి వాహనాలలో వెళ్ళకుండా పలు జాగ్రత్తలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు.

## ఫిషింగ్ హార్బర్ నుతనిఖీచేసిన మత్స్యశాఖకమిషనర్



(శుభోదయంన్యూస్ )బిట్రగుంట: శ్రీపొట్టిశ్రీరాములునెల్లూరుజిల్లా బోగోలుమండలం,జువ్వలదిన్నెలోనిఫిషింగ్ హార్బర్ ను ఆదివారం రాష్ట్రమత్స్యశాఖకమిషనర్ రమాశంకర్ నాయక్ ఐఏఎస్ తనిఖీ చేశాడు. తీరప్రాంతసరిహద్దునియమాలనుఉల్లంగించి ఆంధ్రతీర ప్రాంతంలోనికిఅక్రమంగాచొరబడుతున్న తమిళనాడుజాలర్ల నియంత్రణకుఅవసరమైనచర్యలుచేపట్టేవిషయమై మెరైన్ పోలీసులకు,తీరప్రాంతగస్తీవిభాగానికి,మత్స్యశాఖఅధికారులకు అవసరమైనసూచనలుచేశాడు.పైకార్యక్రమంలోమత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు,సహాయడైరెక్టర్ ఎస్.శ్రీనివాసులు మెరైన్ పోలీస్ అధికారులు,స్థానికమత్స్యకారనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు కరెంటు సర్దుబాటు చార్జీల భారాన్ని వ్యతిరేకిస్తూ సదస్సు



ఒంగోలు, శుభోదయం న్యూస్: స్మార్ట్ మీటర్లు కరెంటు సర్దుబాటు చార్జీల భారాన్ని వ్యతిరేకిస్తూ ఒంగోలు ఎల్బీజీ భవన్ లో ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. సదస్సుకు ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికలలో టిడిపి కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు భారాలు 154 84కోట్లు వేశారు. సెకితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.వి. పుల్లారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలకు నష్టం ఈ మీటర్ల వల్ల కార్పొరేట్ కంపెనీలకు లాభం ' అద్వానీ లాంటి కార్పొరేట్ కంపెనీ ఈ లాభాలను అందుకుంటుందన్నారు. ' అందుకే వీటిని రద్దు చేయాలని కోరుతున్నాము .విద్యుత్ ఉత్పత్తి మొదలు



పంపిణీ వరకు బడా కంపెనీలకు కట్టబెట్టడానికి కేంద్రం చట్ట సవరణ చేస్తుంది. %జఒఖ% జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ25 ఏళ్ళలో లక్ష కోట్ల రూపాయలు అదనపుభారం ప్రజలపై పడుతుందన్నారు.పెంచిన ట్రూ అప్ చార్జీలు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలన్నారుఈ చార్జీల అవసరమైతే ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ వినియోగదారులు అందరూ ఐక్యమై ఈ భారాలకు వ్యతిరేకంగా పోరాడాలని సదస్సు పిలుపునిస్తుంది .ఈ భారాలకు వ్యతిరేకంగా ఈనెల 28వ తేదీన కరెంట్ ఆఫీస్ దగ్గర జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో వివిధ సంఘాల నాయకులు ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి టి భక్త సింగ్ రాజు, కోశాధికారి బత్తుల ముసలా రెడ్డి నాయకులు అబ్బూరి లక్ష్మీనారాయణ దామా శ్రీనివాసులు పౌర సంఘాల సమాఖ్య కన్వీనర్ జీ రమేష్. ఐ ఎల్ పి పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి సుందరం రిటైల్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వేమూరి సుబ్బారావు. రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి . క శేషయ్య ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి ప్రజానాట్యమండలినగర కార్యదర్శి ఎస్ జ్యోతి నగర నాయకులు తంబి శ్రీనివాసులు / హుస్సేన్ డాక్టర్ వి. మాల కొండ య్య తదితరులు పాల్గొన్నారు.ధన్యవాదములతో మారెళ్ళ సుబ్బారావు ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు టి భక్త సింగ్ రాజు ప్రధాన కార్యదర్శి

## బోయిన్ పల్లి పోలీస్ టీమ్, ప్రెస్ టీమ్ పై విజయం
## పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ మ్యాచ్ టాస్ వేసి మ్యాచ్
## ప్రారంభించిన భానుక నర్మద మల్లికార్జున్, జంపన ప్రతాప్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్): కంటోన్మెంట్ మీడియా, బోయిన్పల్లి పోలీస్ క్రికెట్ టీం జట్ల మధ్య 15 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ బోయిన్పల్లి క్రికెట్ మైదానంలో జరిగింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ మ్యాచ్ ను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానుక మల్లికార్జున్ లు ప్రారంభించారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ జట్టు 15 ఓవర్లలో 96 పరుగులు చేసింది. 97 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన మీడియా జట్టు 86 పరుగులు చేసింది. నిత్యం పని ఒత్తిడిలో ఉండే పోలీసులు మీడియా సభ్యులు అందరూ ఒకే చోట చేరి ఉల్లాసంగా ఆడడం సంతోషకరమని బానుక నర్మద తెలిపారు. క్రీడా పోటీలు నిర్వహించేందుకు భవిష్యత్తులో తమ వంతుగా పూర్తి సహకారం అందిస్తామని ఆమె సందర్భంగా తెలిపారు. చివరి ఓవర్ వరకు, పోలీస్ టీం, %ఎ/౦% మీడియా టీం ఉత్కంఠంగా మ్యాచ్ కొనసాగింది. పోలీసుల జట్టులో సీ.ఐ లక్ష్మీనారాయణ రెడ్డి, డి.ఐ సర్దార్ నాయక్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే బానుక నర్మద సైతం బ్యాటు పట్టి అందర్నీ ఆకట్టుకున్నారు.

## శివం పౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సాయం

## మారెళ్ళ సుబ్బారావు పుట్టినరోజు వేడుకలు



ఒంగోలు, శుభోదయం న్యూస్: ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీ మారెళ్ళ సుబ్బారావు పుట్టినరోజు వేడుకలు కేకును అనాధల మధ్య కటింగ్ చేసి స్వీట్స్ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపాము. నిస్సహాయస్థితిలో ఉన్న ముగ్గురు పేద కుటుంబాలు... కిడ్నీ బాధితురాలి వైద్యం కోసం,అంద విద్యార్థికి ఫీజు కోసం, పేద మహిళలకు



జీవనోపాధి నిమిత్తం ఆర్థిక సహాయం మారెళ్ళ సుబ్బారావు పుట్టినరోజు సందర్భంగా అందజేశాము . అనాధలు యాచకులు మాతా శిశు వైద్యశాల రిమ్స్ ప్రభుత్వ వైద్యశాలలోని రోగుల సహాయకులకు మధ్యాహ్నం పూట పౌష్టికాహారాన్ని పంపిణీ చేశాము... మారెళ్ళ సుబ్బారావు ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి. సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు దన్నారపు మస్తాన్రావు. కొమ్మి రమణయ్య. మన్నం శేషయ్య. చెన్నారెడ్డి రామయ్య చౌదరి జనసేన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పద్మ శ్రీ మందకృష్ణ

## మాదిగ పోరాట ఫలితమే ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: చీరాలలోని విజయనగర కాలనీ నందు ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ నందు వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలభిషేకం చేసి కేక్ కోసి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి,ముఖ్య అతిథులుగాపట్ల జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం మాదిగబాపట్ల జిల్లా అధ్యక్షులు వంగెవరపు రమేష్ మాదిగ చీరాల నియోజకవర్గ అధ్యక్షులు తేళ్ల రమేష్ మాదిగవర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు గత 30 సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ గారి 30 ఏండ్ల పోరాట ఫలితంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం పట్ల %వీ్రూా% దండోరా ఉద్యమం తరఫున హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని అమలు చేయబోతున్న,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కిఅదేవిధంగా కూటమి సభ్యులైన బిజెపికి, ప్రత్యేకంగా ప్రధాని నరేంద్ర మోడీ కి, మాజీ ఉపరాష్ట్రపతి పెద్దలు వెంకయ్య నాయుడు కి, ప్రస్తుత కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి కిప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.మందకృష్ణ మాదిగ, అన్నగారు వర్గీకరణ కోసం 30 సంవత్సరాల దండోరా ఉద్యమంలో ఎన్నో నిందలు బాధలు ,శ్రమలు , జైలుకి వెళ్లడం మాదిగ అమరవీరుల ప్రాణాల త్యాగం వల్ల రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని,%వీ్రూా% ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్గీకరణ సాధించుకున్నామని ఈ సందర్భంగా ,మందకృష్ణ మాదిగ, అన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కోసి ఆనందాన్ని పంచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో %వీ్రూా,మీ్రూా,వీజుఖీ% నాయకులతోపాటు విజయనగర కాలనీ గ్రామ పెద్దలు దుడ్డు ఏసుపాదం, తేళ్ల లక్ష్మీ ప్రసాద్, తేళ్ల ప్రసాద్ ,తే దేవదానం, దుడ్డు వెంకటేశ్వర్లు, దాసరి రత్నరాజు, తేళ్ల అశోక్, తేళ్ల చైతన్య, దుడ్డు ప్రసాద్, తేళ్ల లక్ష్మయ్య, తేళ్ల సుబ్బారావు,దుడ్డు జోసెఫ్, చుండూరి రమేష్ ,తేళ్ల రాంబాబు(టీమ్మి),దుడ్డు రవి,దుడ్డు నాగేశ్వరరావు,తేళ్ల రవి, తేళ్ల కిరణ్ ,తేళ్ల రాంబాబు, నూనె పోలయ్య,దుడ్డు ప్రభాకర్ రావు, తేళ్ల చిన్న వెంకటయ్య, దుడ్డు ఈశ్వర్ , దుడ్డు విజయ్ , దుడ్డు చిన్న వీరయ్య,దేగల నాగరాజు, ఉసురు పాటి మోషే, ఉసురుపాటి జక్రయ్య ,పిల్లి పద్మారావు,దుడ్డు మోషే, దుడ్డు మార్క్, వంగేవరపు స్టాలిన్ , మాధవ్ , ముంగర రాజా తదితరులు పాల్గొన్నారు.

## : ఇక నుంచి వాహన నెంబర్ ప్లేట్లపై పిచ్చి రాతలు కనిపిస్తే ఉపేక్షించేది లేదు

## బాపట్ల పట్టణ సీఐ రాంబాబు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల పాత బస్టాండ్ వద్ద పట్టణ సీఐ రాంబాబు వాహన తనిఖీలు నిర్వహించారు. ఇకపై కార్లు, ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్లపై చిలిపి రాతలు, సినిమా హీరోల ఫోటోలు కనిపిస్తే వాహనదారులకు చుక్కలు చూపిస్తామంటున్నారు..వాహనదారులు వివరాలు దొరకకుండా చాలామంది నెంబర్ ప్లేట్ పై నెంబర్లు గుర్తించకుండా రకరకాల డిజైన్లు పేర్లు, స్టిక్కర్లతో తప్పించుకుంటున్నారని రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు తెలిపారు,

## బిసలమానేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి వడారీ రామక్రిష్ణ కుటుంబ సభ్యులు

### సుమారు 35,000 రూ విలువ గల ఎలక్ట్రికల్ సామాన్లు అందజేత



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) మండల పరిధిలోని బిసలమానేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి వడారీ రామక్రిష్ణ కుటుంబ సభ్యులు సుమారు 35,000 రూ విలువ గల ఎలక్ట్రికల్ సామాన్లు అందజేశారు. గతంలో భజన మందిరం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థలంలో నూతనంగా రామాలయాన్ని నిర్మించారు. రామాలయం నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో వడారి రామక్రిష్ణ కుటుంబ సభ్యులు 35,000 విలువ గల ఎలక్ట్రికల్ సామాన్లు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాచారి, అస్వర్థ నారాయణ,గిరింద్ర, నారాయణస్వామి, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ డీసీపీ హనుమంత్ రావు గారికి శుభాకాంక్షలు తెలిపిన హెచ్ఎల్ యూనియన్ నాయకులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్): బాలానగర్ ఏసీపీ కార్యాలయం లో హనుమంత్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసాము.ఏసీపీ గా పనిచేస్తున్న వారికి ఇటీవల అడిషనల్ డీసీపీ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి పూల బోకె తో శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి. యు.సి అధ్యక్షులు మరియు హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, ఏసీపీ గా వారు చేసిన సేవలను గుర్తించి అడిషనల్ డీసీపీ గా ప్రమోషన్ పొందటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శాంతి భద్రతలు కాపాడటం లో తన వంతు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎడబ్ల్యు వైస్ప్రెసిడెంట్ కూతాడి కృష్ణా,జాయింట్ సెక్రెటరీస్ డి.వెంకటపతి,నాగార్జున,వెంకటేష్,ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వై. భాస్కరావు, ఎ.మనోహర్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అద్దంకి దయాకర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఐ. యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్):ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన ఉద్యమకారుడు, ప్రముఖ అంబేద్కర్ వాది, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అద్దంకి దయాకర్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసిన ఐ. యన్.టి.యు.సి కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు, మరియు అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కనాగరాజు,అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ ఉపాధ్యక్షులు కూతడి కృష్ణా, జై భీమ్ మాల బహుజన సంఘం ప్రధానకార్యదర్శి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## 5వ గోమాత కల్యాణ మహోత్సవానికి రావాలని దత్తన్నకు ఆహ్వానం

### శ్రీశ్రీశ్రీ అంబాత్రేయ క్షేత్రం పీఠాధిపతి డాక్టర్ ఆదిత్య పరా శ్రీ గురువు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్):వచ్చేనెల 4వ తేదీన బిజ్వారం గ్రామం, ఊట్కూరు మండలం, నారాయణపేట జిల్లాలో శ్రీశ్రీశ్రీ అంబాత్రేయ క్షేత్రం పీఠాధిపతి డాక్టర్ ఆదిత్య పరా శ్రీ గురువు ఆధ్వర్యంలో 5వ గోమాత కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నామని, డాక్టర్ ఆదిత్య పరా శ్రీ గురువు తెలిపారు. శనివారం నాడు రామ్ నగర్ లోని, హైదరాబాద్ స్థానికులు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ను వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక ఇచ్చి, గోమాత కల్యాణానికి హాజరుకావాలని, ఆదిత్య పరా శ్రీ స్వామి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ గారి వెంట మీసాల రామన్న, జె.గోవింద్ రాజు, డి.కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత అందించిన శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్




మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేటమండలం కొత్త మల్లూరు గ్రామానికి చెందిన పుణ్యం గోవర్ధన్, అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ పరిస్థితి గురించి ఆ గ్రామవాసి ములిగేల నరేష్ ద్వారా తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్టు చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ , ట్రస్ట్ చైర్మన్ ఆదేశాల మేరకు ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతుల కంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి సహాయంగా 50 కేజీల బియ్యం 5 కేజీల నూనె క్యాన్ అందించారు..ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్, ట్రస్టు సభ్యులు నన్నే బోయిన సాంబయ్య, గ్రామస్తులు మునిగిల నరేష్, సాంబులు, శ్రీనివాస్, సరిత పాల్గొన్నారు,

## సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాటమే భగత్ సింగ్ కు ఘన నివాళి : సిపిఎం పార్టీ



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాడటమే భగత్ సింగ్ మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో 94 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం వారు మాట్లాడుతూ వందేళ్ల క్రితం బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా బ్రిటిషర్ల దోపిడీ,పీడనల నుండి విముక్తి కావాలని 23 సంవత్సరాల అతి చిన్న వయసులో వారిని ఎదిరించి భారతదేశ ప్రజల హృదయాల్లో స్వాతంత్ర్యకాంక్షను రగిలించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అయన స్నేహితులు రాజ్ గూర్,సుఖ్దేవ్ లు అని వారి స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి నేడు వెర్రిపుంతలు తొక్కుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.నాడు భగత్ సింగ్ కేవలం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి విముక్తి పొందడమే కాకుండా స్వాతంత్ర్య అనంతరం స్వదేశి దోపిడీ,పీడనల నుండి విముక్తి కావాలని కోరుకున్న ఏకైక స్వాతంత్ర ఉద్యమకారుడని గుర్తు చేశారు. నాడు భగత్ సింగ్ చెప్పినట్లు నేడు స్వదేశంలో దోపిడీ,పీడనలు,దౌర్జన్యాలు,కొనసాగుతున్నాయన్నారు ఒక వ్యక్తి మరొక వ్యక్తిని ఒక జాతి మరొక జాతిని దోపిడీ చేసే విధానంలో మార్పులు వచ్చేదాకా విప్లవం ఉంటుందని విప్లవంఅజయమంటూ నినదించిన గొప్ప ముందుచూపు కలిగిన విప్లవకారుడని గుర్తు చేశారు నేడు దేశంలో కొనసాగుతున్న అసమానతలకు, సామ్రాజ్యవాదానికి మతోన్మాదానికి పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా పోరాడే అనేకమంది భగత్ సింగ్ లు నేడు అవసరం ఉందని వారి స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాల్లో యువకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లోడేమల్లేశం,దయ్యాల సత్యరాములు,కందగట్ల సాయిరెడ్డి, వేముల నాగరాజు, కల్కూరి రామచంద్రు,వేముల ప్రవీణ్, గ్రామ ప్రజలు కందడి భూపాల్ రెడ్డి, చిన్నంఅంజయ్య,గుణగంటి గౌరిష్,కల్కూరి పాపయ్య, సిరికొండ యాదయ్య, కందడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టాన్ని అమలు చేయాలి : ఏఐవైఎఫ్ డిమాండ్




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలోభగత్ సింగ్,రాజు గురు, సుఖ్ దేవుల 94 వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ పరాయి పాలకులను దేశం నుండి తరిమికొట్టే మహోన్నతమైన పోరాటంలో పాల్గొనడంతో పాటు దేశ యువకులందరికి ఎంతో స్ఫూర్తిదాయకముని అన్నారు. భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్ లు తమ చిన్న వయసులలోనే ఉరికంబాన్ని ముద్దాడి ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. వారి త్యాగాలు ఎంతో గొప్ప వని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో అంతటి త్యాగాలు అవసరం లేకున్న ,కనీసం తమ హక్కుల కోసమై గలవేత్తవలసిన యువత ఈ దేశంలో యువత పెడదారిన పడుతుందని మద్యం మత్తు డ్రగ్స్, బెట్టింగులకు పాల్పడుతూ చెడు వ్యసనాలకు అలవాటై యువత చిన్న భిన్నం కావలసిన పరిస్థితి ఈ దేశంలో ఏర్పడ్డది.వీటి అన్నింటికీ కారణం యువతకు ఉపాధి లేకపోవడం అందుకే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను పార్లమెంట్లో చట్టం చేసి యువతకు ఉపాధి మార్గాలు వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, కనక బోయిన ఆంజనేయులు, సుదగాని మచ్చ గిరి, నలబాల సోమేశ్, నవీన్, పూదూరి నరేష్, బైకాని మల్లేష్, దుంప సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : పరకాల నియోజకవర్గ కేంద్రంలోని పరకాల పట్టణంలో బస్టాండ్ కూడలి (రాజధాని టీ ప్యాలెస్) ఎదురుగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నగరిప్రీతం జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మకంటి చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమానికి 20,232 బడ్జెట్ కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, దీనిని దళిత సామాజిక వర్గానికి చెందిన అందరూ వినియోగించు కోవాలని, దళితుల సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని,,రాజీవ్ యువ వికాసం ద్వారా కూడా ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నదని,తద్వారా ఈ ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గార్ల సారాధ్యంలో ఎస్సీ సంక్షేమానికి పెద్ద ఎత్తున చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. అలాగే అసెంబ్లీ సమావేశాల్లో దేశంలో ఏ రాష్ట్రంలో చేయనీ ఏబిసిడి వర్గీకరణ కోసం చట్టబద్ధత కల్పించిన ఘనత కాంగ్రెస్



పార్టీ. ఎస్సీల పట్ల చొరవ చూపినందుకు గాను హర్షం వ్యక్తం పరుస్తూ దీనికి కృషి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిప్రీతం అన్న తోడవడం ఆనందదాయకమని, ప్రజా పాలనలో అభివృద్ధి ప్రదాత పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అత్యంత కీలకంగా నియోజకవర్గంలోనీ ఎస్సిల సంక్షేమానికి పాటుపడే రీతిలో పనిచేస్తున్నారని, అలాగే వచ్చే కార్పొరేషన్ రుణాలు కూడా ఎస్సీ సామాజిక వర్గాల అందరికీ సమన్యాయం చేస్తారు కాబట్టి దీనిని ప్రతి ఒక్కరు నిరుద్యోగులు బాగుపడాలని రీతిలో రాజీవ్ యువ వికాసం ద్వారా కార్పొరేషన్ రుణాలు అందించే రీతిలో అనుక్షణం ప్రజాహితమే ప్రజా ప్రభుత్వ అందించడమే లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి , కాంగ్రెస్ నాయకులు చెరుపెల్లి మొగిలి,ఒంటేరు వరుణ్, మడికొండ సంపత్, బొచ్చు రవి, బొచ్చు జితేందర్, బొచ్చు మోహన్, గోట్టే రమేష్, బొచ్చు జెమిని, దుప్పటి సాంబశివుడు, బొచ్చు అనిల్, కోడెపాక రాకేష్, మంద నరేష్, జూపాక కిషన్, బొచ్చు రవికుమార్, కొండమల్ల రాజు, బొచ్చు ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామానికి చెందిన దన్నూరు పోతురాజు కుమారుడు అయిన దన్నూరు సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ బాలన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు పోదెం రాంబాబు ఆధ్వర్యంలో పి ఎ సి ఎస్ చైర్మన్ తోట రమేష్,జిల్లా నాయకులు తాటి కృష్ణ,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ వీరు మృతుని కుటుంబానికి 12,500 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలన్నగూడెం గ్రామ ప్రధాన కార్యదర్శి చెన్నూరి సాంబయ్య యాలం లక్ష్మీనారాయ కల్తీ శ్రీను మోడెం ఈశ్వర్ యాలం లక్ష్మీపతి జనగం చుక్కయ్య దంతనపల్లి నరేందర్ తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ దంతనపల్లి నరేందర్ సోషల్ మీడియా వారియర్స్ యలం శ్రీను పాయం చందర్రావు పూజారి సతీష్ బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజుపేట పంచాయతీ అస్తవ్యస్తం



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం రాజుపేటలో విధి లైట్లు పోయి (వెలగకా) సరైన రోడ్ల సైడ్ కాలువలలో పూడిక తీసిన నీళ్లు పోతున్నాయో లేవో గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించు కోవడం లేదని బిఆర్ఎస్ మండల నాయకులు మాల్ రెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.గ్రామ వీధుల్లో స్ట్రీట్ లైట్లు పోయి రోజులు గడుస్తున్న కనీసం పట్టించుకోవడం లేదని గ్రామ పంచాయతీ సెక్రటరీ ఏ విధుల్లో డ్యూటీ చేస్తున్నాడో అర్థం కాని పరిస్థితుల్లో గ్రామ ప్రజలు ఉన్నారని కనీసం స్ట్రీట్ లైట్ వెలగక డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేని పరిస్థితి గతంలో ఎన్నడైన ఈ పరిస్థితి ఉందా ప్రశ్నించారు? గతంలో రోడ్డు డ్రైనేజీ తీసి శుభ్రం చేశారు కానీ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిమ్మగడ్డ ప్రవీణ్ ఇంటి వద్ద వాటర్ పోకుండా నీళ్లు నిల్వ ఉండి దుర్వాసన వచ్చి ఆ నీటిలో ఈ గలు దోమలు చేరి రోగాలు వచ్చే అవకాశం ఉందని ఇప్పటికైనా కార్యదర్శి స్పందించి వీధి లైట్లు డ్రైనేజీ పనులను చేయాలని అన్నారు

శుభోదయం
సోమవారం -24-మార్చి-2025

# : పోరాటంలో విజయం సాధించిన భారత దేశం నేడు మత విద్వేషాలకు పునాది వేస్తోంది బీజేపీ



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని అడుగడుగునా అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వం రాజ్యంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ ప్రజల హక్కులను హరించే కుట్రలో భాగమే అంబేద్కర్ గారిని అవహించడం.దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాజ్యంగాన్ని పరిరక్షిస్తుంది. టీపీసీసీ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు నాయిని,ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో సమావేశం.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత దేశం బలమైన రాజ్యంగా విలువలతో కూడిన అభివృద్ధి చెందిన దేశమని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు.ఆదివారం రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,టీపీసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారి ఆదేశాల మేరకు జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పిలుపుతో దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ,కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా మరియు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెండు జిల్లాకు ఇంచార్జ్ లుగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరియు రాయల నాగేశ్వర్ రావు లను నియమించారు.ఈ సన్నాహక సమావేశంలో పరకాల నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి కుడా చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్పాల్గొన్నారు.రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం,సౌభ్రాతృత్వం పట్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని గడిచిన 11 ఏళ్లుగా రాజ్యాంగాన్ని రాజ్యంగా విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే నాయిని మండిపడ్డారు.జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిపై చేసిన ప్రసంగం పై దేశవ్యాప్తంగా ప్రశ్నించాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని అన్నారు.రాజ్యంగా విలువలని గౌరవించే విధంగా రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకున్నదని తెలిపారు.భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే మన దేశంలో మతకల్లోలాలు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పట్ల దేశ నలుమూలల నుంచి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మన దేశ భవిష్యత్ కోసం మన నినాదమని అన్నారు.మండల స్థాయి,గ్రామ స్థాయి,డివిజన్ లలో మనమంతా ఒక్కటే రాజ్యాంగం మన హక్కుల పరిరక్షణకు కొరకు నిలువుటద్దమని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ నెలలో పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన పర్యటిస్తూ రాజ్యంగా విలువలని కాపాడేలా ప్రజలను మరింత చైతన్యవంతులని చేయాలని పిలుపునిచ్చారు.నూతన పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ పార్టీ విధేయతకు కట్టుబడి ఉన్నారని వారి ఆదర్శాలను,ఆదేశాలను పాటిస్తూ పార్టీ పరంగా పిలుపునిచ్చిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ద్వంద విధానాలపై ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ వీడియోని ఈ సందర్భంగా తిలకించారు.సమావేశ అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశంలో హనుమకొండ,వరంగల్ జిల్లాల మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన మంత్రి కొండ సురేఖ




తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): తెలంగాణ దేవాదాయ శాఖ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ అర్చకులు, అధికారుల తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శ్రీరామ నవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవం"కు ఆహ్వానించారుఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు కూడా మంత్రి కొండా సురేఖ ఆహ్వానం పలికారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవం పోస్టర్‌ను ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రులు విడుదల చేశారుఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన భూసేకరణ, ఇతర వివరాలను సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ, అవసరమైన నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను అందజేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారుసీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఇటీవల ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడంతో, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి గుమ్మడిదల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ములు గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గాల హక్కుల కోసం మందకృష్ణ మాదిగ అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. వర్గీకరణ కోసం చేసిన దీర్ఘకాల పోరాట ఫలితంగా బిల్లు ఆమోదించబడిందని, ఇది వర్గీకరణ కోసం పోరాడుతున్న ప్రజలకు విజయపథంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, యువజన నాయకుడు మంద భాస్కర్ రెడ్డి, అలాగే ఉదయ్ కుమార్, కరుణాకర్, శ్రావణ్ రెడ్డి, బొంతపల్లి సుదర్శన్, సత్యనారాయణ, తుడుం రవి ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ను పరామర్శించిన నేతలు



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఇటీవల గుండె సంబంధిత సమస్యతో చికిత్స పొందారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో విశ్రాంతి తీసుకుంటున్న మదన్ రెడ్డిని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మదన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత క్రియాశీలంగా పాల్గొనాలని ఆకాంక్షించారు. గత కొన్నేళ్లుగా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన మదన్ రెడ్డి త్వరగా పూర్తిగా కోలుకోవాలని కోరారు.

# ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు



శుభోదయం న్యూస్, సంగెం: మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి. ప్రీతం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రీతం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు( ఏపీఆర్), మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అప్పల కవిత, గ్రామ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్, సంగెం గ్రామ ప్రధాన కార్యదర్శి పోలబోయిన శ్రీనివాస్, పులి సాంబయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నల్లతీగల రవి, మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు మునుకుంట్ల మోహన్, మైనార్టీ నాయకులు ఎండి షకిల్, కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీనివాస్, నమిండ్ల ఏలీయా, కోదాటి సమ్మయ్య, పేర్ల రాజు, నల్లా రాజు, రావుల కిరణ్, పులి రాజశేఖర్, రైతు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంగంపేట గ్రామంలో
## ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్ నిర్మిస్తున్న యజమాన్యం

జిన్నారం, (శుభోదయం న్యూస్): జిన్నారం మండలం మంగంపేట గ్రామంలోని 45 46 47 సర్వే



నంబర్లు గల నూతనంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్ యజమాన్యం ఇంతవరకు గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పనులు మాత్రం యధావిధిగా జరుపుతున్నారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా మరియు ఎల్ ఆర్ ఎస్ అనుమతులు తీసుకోకుండా వెంచర్ యజమాని గ్రామానికి రావాల్సిన నిధులు రాకుండా గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి కి కూడా తెలియకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు ఇట్టి విషయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మంగపేట గ్రామ నాయకులు మార్చబోయిన శ్రీకాంత్ కోరుతున్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి పిడిఎస్ యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్




బీర్కూరు, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):భారత ఉపఖండాన్ని ప్రభావితం చేస్తూ ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖ దేవ్ లు స్ఫూర్తితో ఉద్యమించాలని పి డి యస్ యూ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవుని పల్లి లో గల భగత్ సింగ్ విగ్రహానికి శనివారం 94వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మెదడు ను దేశం కోల్పోయిందని భగత్ సింగ్ 94వవర్ధంతి లో ఆయన అన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు దేవిసింగ్ ,పి డి ఎస్ యు జిల్లా నాయకులు రాకేష్ ,శేఖర్, శ్రీకాంత్ ,శివాజీ, అరవింద్ ,పార్టీ మండల నాయకులు పోశాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న డ్రగ్స్ ఆన్లైన్ బెట్టింగులు
## దక్షణాది రాష్ట్రాల మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉమాశంకర్



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) మార్చి 23 : మానవ జీవితాలను మాదకద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్ చిన్నాభిన్నం చేస్తున్నట్లు దక్షిణాది రాష్ట్రాల మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉమాశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి ఆర్విఎం మెడికల్ కళాశాల వద్ద మానసిక వైద్యుల సంఘం, తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించగా, రాష్ట్ర శాఖ అధ్యక్షులు అశోక్ చందాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసై యువత పక్కదారి పడుతుండడం దురదృష్టకరం కాగా, ప్రాథమిక స్థాయి నుండే అవగాహన కలిగిస్తూ వాటి బారిన పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఇందుకోసం కఠిన చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉండడంతో పాటు జరిగే నష్టాన్ని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని కోరారు. శిక్షణ పొందుతున్న మానసిక వైద్యులు అప్రమత్తంగా ఉంటూ ఈ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో నూతన చికిత్స విధానాలు ఉత్తేజ పరుస్తాయని, అయితే గత మూడేళ్లుగా ఉత్తమ రాష్ట్ర శాఖగా గుర్తింపు పొందడం మంచి పరిణామని స్పష్టం చేశారు. యువ మానసిక వైద్యుల సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో సేవలందించేందుకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మానసిక వైద్యులకు విద్య అవగాహన, వృత్తి నైపుణ్యానికి గొప్ప వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ యాకయ్య, ఒరిస్సా రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ కర్, ప్రముఖ మానసిక డిపుణులు డాక్టర్ ఎర్ర శ్రీధర్, డాక్టర్ జార్జి రెడ్డి, డాక్టర్ ఆకుల విశాల్, డాక్టర్ పోరండ్ల కిషన్, డాక్టర్ మన్మోహన్ రాజ్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ అనిత, డాక్టర్ ఫణికాంత్, డాక్టర్ శరణ్య, కళాశాల సీఈఓ దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ పై మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతుమంత్రి పొన్నం ప్రభాకర్



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) మార్చ్ 23: మాజీ సీఎం గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ పై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి చేస్తున్న పోరుబాట పాదయాత్రకు ఆదివారం షామీర్ పేట శివారులో సంఘీభావం ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, వివిధ శాఖలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ జరుగుతున్నట్లు స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేస్తే ఎంతటి వారైనా బాధ్యులు కావాల్సిందేనని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం కెసిఆర్ కు తగదని హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తామని ఆయన అనడం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భ్రమల్లో ముంచడమేనని ఎద్దేవా చేశారు. గజ్వేల్ మాజీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట గజ్వేల్ లో చేపట్టిన పథకాల్లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకోవడంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కెసిఆర్ న్యాయం చేయాలన్నదే తన డిమాండ్ అని పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు స్థానిక ఎమ్మెల్యేగా కేసీఆర్ అండగా నిలవాలని, నిర్వాసితుల పేరిట దోచుకున్న నిధులపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కెసిఆర్ ఫా%శీ%హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలని, గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని, తద్వారానే తాను పొందిన రూ 58 లక్షలు జీతభత్యాలకు న్యాయం జరుగుతుందని, స్పందించని పక్షంలో కేసీఆర్ ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని స్పష్టం చేస్తూ సోమవారం రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందించనున్నట్లు వివరించారు. కాగా నర్సారెడ్డి, అంక్షారెడ్డి చేపట్టిన పోరుబాట పాదయాత్రకు కార్పొరేషన్ చైర్మన్లు కల్వ సుజాత, వెన్నెల, పిసిసి ప్రతినిధి హరి వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూంండ్డి, ఎలక్షన్ రెడ్డి, తదితరులు సంఘీభావం ప్రకటించారు.

# : వ్యాపార విశ్లేషకులుగా కెరీర్ అవకాశాలు

డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్, చైతన్య భారతి సాంకేతిక విజ్ఞాన సంస్థ – హైదరాబాద్



హైదరాబాద్, శుభోదయం న్యూస్: మొదటిగా వ్యాపార విశ్లేషకుడుగా పనిచేయడటానికి వ్యాపార అవసరాలను విశ్లేషించి, మరియు దానిని డాక్యుమెంట్ చేయాలివస్తోంది. ఈ డాక్యుమెంట్ చేయటానికి ప్రాజెక్ట్ మేనేజర్లతో మరియు టెక్నికల్ టీంతో కలసి పనిచేయాలిసివస్తుంది . వ్యాపార విశ్లేషకులు ప్రాజెక్ట్ మేనేజర్, టెక్నికల్ టీమ్‌తో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్ట్‌కు అవసరమైన అన్ని వివరాలను డాక్యుమెంట్ చేయడం చాలా కీలకం. ఒక టీం సభ్యునిగా కావసిన అర్హతలు ఈ సమయంలో చాల అవసరం. ఫంక్షనల్ అనాలిస్ట్ సాధారణముగా నిర్దిష్ట వ్యాపార విభాగాల ( ఫైనాన్స్, ఎచ్ ఆర్, సప్లై చైన్ ) డేటాను విశ్లేషించడం చేస్తారు. సిస్టమ్స్ అనాలిస్ట్) వ్యాపార అవసరాలను టెక్నికల్ రిక్వైర్మెంట్లుగా మలచడం చేస్తారు.ప్రాసెస్ అనాలిస్ట్ వ్యాపార విధానాలను విశ్లేషించి దీనిలో మెరుగుదలలు సూచించడం చేస్తారు.ప్రొడక్ట్ ఓనర్ / ప్రొడక్ట్ మేనేజర్ అజైల్ టీమ్‌లో భాగస్వామిగా ఉండి, ప్రొడక్ట్ లక్ష్యాలను నిర్వచించడం చేస్తారు.స్పెషలైజ్డ్ వ్యాపార విశ్లేషక పాత్రలుడేటా అనాలిస్ట్ వ్యాపార డేటాను విశ్లేషించి ట్రెండ్స్, ప్యాటర్న్‌ను గురుంచి వివరిస్తారు. ఎస్ క్యూ ఎల్, పవర్ బి ఐ, టాబ్లలు వంటి సాఫ్ట్వేర్ వాడతారు. బిజినెస్ ఇంటెలిజెన్స్ అనాలిస్ట్ డేటాను విశ్లేషించి డాష్‌బోర్డ్స్, రిపోర్టులు రూపొందిస్తారు. అజైల్ వ్యాపార విశ్లేషకుడు అజైల్ టీమ్‌లలో యూజర్ స్టోరీస్ తయారు చేసి ప్రాధాన్యత ఇస్తారు. డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ అనాలిస్ట్ సంస్థల్లో డిజిటల్ టూల్స్, సాఫ్ట్‌వేర్ అనుసంధానాన్ని సులభతరం చేస్తారు. అవసరమైన నైపుణ్యాలుటెక్నికల్ స్కిల్స్: డేటా విశ్లేషణకు ు ఎస్ క్యూ ఎల్ , ఎక్సెల్ డేటా విజువలైజేషన్ కోసం – పవర్ బి ఐ , టాబ్లలుప్రాసెస్ మోడలింగ్ – బి పి ఎమ్ ఏం, యూ ఎమ్ ఎల్ సర్టిఫికేషన్లు పొందుటకు ఈ క్రింది కోర్సులు ఎంతో అవసరం సర్టిఫైడ్ బిజినెస్ ఎనాలిసిస్ ప్రొఫెషనల్ , పి ఎమ్ ఐ ప్రొఫెషనల్ ఇన్ బిజినెస్ ఎనాలిసిస్ , ఎంట్రీ సర్టిఫికెట్ ఇన్ బిజినెస్ ఎనాలిసిస్, ఎజైల్ సర్టిఫైడ్ ప్రాక్టీషనర్ , సర్టిఫైడ్ స్క్రమ్ ప్రోడక్ట్ ఓనర్ జీతం మరియు వృద్ధి అవకాశాలు ఎంట్రీ లెవెల్: ?4 7 లక్షలు/ సంవత్సరానికి మిడ్ లెవెల్: ?8 15 లక్షలు/సంవత్సరానికిసీనియర్ లెవెల్: ?15 30 లక్షలు/సంవత్సరానికి

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు
## ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముధం నరసింహ యాదవ్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్):ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముధం నరసింహ యాదవ్ అన్నారు. గౌరీ నగర్ మసీద్ లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో, మైనార్టీ నాయకులతో కలిసి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముస్లింలు నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలను పవిత్రంగా పాటిస్తారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నరేందర్ గౌడ్, మైనార్టీ నియోజకవర్గం అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్ భాయ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ భాయ్, చందు యాదవ్,



మైనారిటీ నాయకులు ఇలియాస్ బేగ్, నదీమ్ పటేల్, నవాజ్ ఘోరీ, సదన్ ఘోరీ, షేక్ షకీల్, షానవాజ్, ఖసీర్, రీయసుద్దీన్, అల్తాప్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, కేసీఆర్‌పై సోము వీర్రాజు అనుచిత వ్యాఖ్యలు



విశాఖ: దక్షిణాది రాష్ట్రాల సమావేశం, స్టీట్‌ప్లాంట్ ఉద్యోగుల దీక్షపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాల సమావేశం కోతికి కొబ్బరికాయ దొరికినట్టుందని అన్నారు. స్టీల్ ప్లాంట్ కోసం నిరాహార దీక్ష చేస్తున్న వారికి బుర్ర ఉందా? అని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమం చేసే వారు మన వాళ్ళు కాదంటూ ఆరోపించారు. విశాఖలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మీడియాతో మాట్లాడుతూ.. డీలిమిటేషన్ అంటూ డీఎంకే రాజకీయం చేస్తోంది. ఏ రాష్ట్రంలో అయినా సీట్లు తగ్గాయని, పెరిగాయని డ్రాఫ్ట్ ఏదైనా రిలీజ్ అయిందా?. మా ముందు చాలామంది ఎన్నో కలలు కన్నారు.. అన్నీ కరిగిపోయాయి. మా ముందు ఎగిరే మీ రాష్ట్రాలు కూడా ఉండవు.. మీరూ ఉండరు. డీఎంకే ఎక్కువకాలం ఉండదు. లక్కీగా అయినా తెలంగాణ ముఖ్యమంత్రి స్క్వేర్ ఫీట్‌కు ఇంత అని లెక్కల్లో ఉన్నారు. మాదే స్టాండర్డ్ ఉన్న పార్టీ అని వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో ఉక్కు ఉద్యమంపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్ కోసం నిరాహార దీక్ష చేస్తున్న వారికి బుర్ర ఉందా?. స్టీల్ ప్లాంట్ నష్టాలకు కార్మిక నాయకులే కారణం. కార్మిక నాయకులు ఎక్కడి నుంచి వచ్చారు?. కార్మికులు కష్టపడుతుంటే కార్మిక నాయకుల కళ్ళు మండుతున్నాయి. జపాన్‌లో అయితే ఈ కార్మిక నాయకులను ఏం చేసేవారు. తిన్నది అరగక ఉద్యమం చేస్తున్నారా అని ఉద్యమ నాయకులని అడగాలి. స్టీల్ ప్లాంట్ ఉద్యమం చేసే వారు మన వాళ్ళు కాదు. వాళ్ళు చైనా బాగుండాలని కోరుకుంటారు.. వాళ్లని నమ్మవద్దు. ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చాం ఇంకేం కావాలి అని ప్రశ్నించారు. అలాగే, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. అధికారం అంటే అభివృద్ధి కోసం పనిచేయాలి. ప్రజల అభివృద్ధి కోసం కాకుండా కేసీఆర్ కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం పని చేశారు. కల్లల్లో ఒత్తులు వేసుకొని అభివృద్ధి చేసి చూపిస్తాం అని కామెంట్స్ చేశారు.

# ఈనెల 25న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 30న ఉగాది ఆస్థానాన్ని టీటీడీ వైభవంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా మార్చి 25న మంగళవారం ఉదయం 6 నుంచి11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని టీటీడీ అధికారులు వివరించారు. . ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేస్తారని వివరించారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారని టీటీడీ అధికారులు వివరించారు. అనంతరం ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించి , భక్తులకు దర్శనానికి అనుమతిస్తారని చెప్పారు. ఈ కారణంగా మార్చి 25న వీఐపీ బ్రేక్ దర్శనాలు , అష్టదళ పాదపద్మారాధన సేవను రద్దు చేసినట్టు వెల్లడించారు. 24న ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని స్పష్టం చేశారు.

# కార్యకర్త కొడుకుని భుజాల మీదకి ఎక్కించుకున్న పవన్..



**అమరావతి,:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్నాడు. ఒప్పుకున్న సినిమాలని పూర్తి చేస్తూనే మరోవైపు రాజకీయ కార్యక్రమాలలో పాల్గొంటున్నాడు. తాజాగా కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా పూడిచెర్ల బహిరంగ సభలో ఆయన సందడి చేశారు. ఈ కార్యక్రమానికి భారీగా టీడీపీ, జనసైనికులు తరలివచ్చారు. అయితే ఈ సభలో ఓ ఆసక్తికర సంఘటన జరిగింది. ఓ కార్యకర్త తన బిడ్డ తలకు ఎర్రటి తువ్వాలు చుట్టి.. అచ్చం పవన్ కళ్యాణ్ లా రెడీ చేసి తీసుకు రాగా, అతను పవన్ కంట పడ్డాడు. వెంటే అది గమనించిన పవన్ కళ్యాణ్ ఆ బుడ్డోడిని స్టేజ్ మీదకి తీసుకురావాలని కోరాడు. బుడ్డోడు వేదిక మీదకు రావడంతో వెంటనే బుజం మీద కూర్చోపెట్టుకొని ఎంతో ఆప్యాయంగా పలకరించాడు. ఇందుకు సంబంధించిన పిక్స్, వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక ఇదే సభలో పవన్ కళ్యాణ్ అభిమానులు ఓజీ ఓజీ అని నినాదాలు చేశారు. పవన్ కళ్యాణ్ కనిపిస్తే చాలు.. ఆయన అభిమానులకు పూనకాలు రావడం కామన్. ఓజీ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుంచి కళ్యాణ్ ఎక్కడ కనిపించినా ఓజీ ఓజీ అంటూ అరుస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే కర్నూలు జిల్లాలోని పూడిచర్లలో పంట కుంట నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేసి అనంతరం సభలో ప్రసంగిస్తుండగా ఫ్యాన్స్ చేసిన ఓజీ సౌండ్.. రీసౌండ్ గా మారింది. దాంతో పవన్ కళ్యాణ్ నేను ఇప్పుడు డిప్యూటీ సీఎంని.. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాను. నేను అభివృద్ధి కార్యక్రమాలపై ఫోకస్ చేస్తుంటే.. ఫ్యాన్స్ ఇంకా ఓజీ మూడ్‌లోనే ఉండిపోవడం తనకు నచ్చలేదంటూ పవన్ నవ్వుతూ చెప్పారు. అయితే మీతో పెట్టుకోలేం.. మీకో నమస్కారం అనేశారు పవన్ కళ్యాణ్.

# కూలిన 120 అడుగుల ఎత్తైన రథం..
# ఒకరు మృతి, పలువురికి గాయాలు



బెంగళూరు: ఊరేగింపు సందర్భంగా 120 అడుగుల ఎత్తైన రథం కూలింది. ఈ సంఘటనలో ఒకరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కర్ణాటకలోని బెంగళూరు రూరల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అనేకల్‌లోని హుస్కూర్‌లో శనివారం మద్దురమ్మ జాతర జరిగింది. ఈ సందర్భంగా వంద అడుగులకుపైగా ఎత్తైన రెండు రథాలను ఆలయ నిర్వాహకులు తయారు చేయించారు. కాగా, ఊరేగింపు సందర్భంగా రెండు రథాలను తాళ్ల సహాయంతో భక్తులు లాగారు. అయితే ఈదురు గాలుల వల్ల120 అడుగుల ఎత్తైన రథం అదుపుతప్పి ఒక పక్కకు కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. పలువులు గాయపడ్డారు. పలు వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. మరోవైపు పోలీసులు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. మృతుడ్ని తమిళనాడులోని హొసూర్‌కు చెందిన లోహిత్‌గా గుర్తించారు. ఎత్తైన రథం కూలిన సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# రైతుపై కర్కశం



పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) గ్యారంటీకి చట్టబద్ధత కల్పించాలని పంజాబ్ సరిహద్దు శంభు, ఖనౌరి ప్రాంతాల్లో సంవత్సరం నుంచి ఏకబిగిన ఆందోళన చేస్తున్న రైతు శిబిరాలను గురువారం పంజాబ్ పోలీసులు బలప్రయోగంతో తొలగించడం దారుణం. రైతుల పోరాటాన్ని తీవ్రతరం కావించేందుకు నాలుగు నెలల నుంచి ఆమరణ నిరసన దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్‌జిత్‌సింగ్ దల్లేవాల్‌ను, మరికొంత మంది నాయకులను అదుపులోకి తీసుకొని బంధించడం దుర్మార్గం. కేంద్ర బృందంతో చర్చల సమయంలో చేపట్టిన ఈ అణచివేత చర్యతో రైతుల, రైతు ఉద్యమాల పట్ల మోడీ ప్రభుత్వ కర్కశ వైఖరి మరోసారి వెల్లడైంది. రైతులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న గుడారాలు, ట్రాలీలు, నిర్మాణాలను పోలీసులు జెసిబిలతో నేలమట్టం చేసి ఆందోళనకారులను చెల్లాచెదురు చేసి భయోత్పాతాన్ని సృష్టించింది పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం. ఏడాది నుంచి బైఠాయించిన అన్నదాతలను ఉన్నపళాన పదే పది నిమిషాల్లో ఖాళీ చేయాలని హుకుం జారీ చేసి వెనువెంటనే వేలాది మంది పోలీసులు భద్రతా బలగాలను మోహరించి ఆపరేషన్ చేపట్టడాన్ని బట్టి బిజెపి, ఆప్ చేతులు కలిపాయని భావించాలి. మోడీ సర్కారు తెచ్చిన నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటానికి అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఆప్ మద్దతిచ్చింది. పంజాబ్‌లో అధికారంలోకి రాగానే కేంద్రంపై పోరాడుతున్న రైతులపై విరుచుకుపడింది. పార్లమెంట్ జరుగుతుండగా ఆప్ ఇటువంటి కర్కశానికి ఒడిగట్టడం గమనార్హం. మోడీ ప్రభుత్వం రైతులను ఆగంబట్టించే, సాగును కార్పొరేట్లకు అప్పగించే వినాశకర మూడు నల్ల వ్యవసాయ చట్టాలను దేశంపై రుద్దగా ఢిల్లీ సరిహద్దుల్లో కర్షకులు 2020-21 మధ్య సంవత్సరానికిపైగా నిరవధికంగా బైఠాయించారు. తుదకు మోడీ సర్కారు నల్ల చట్టాలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఆ సందర్భంగా ఎంఎస్‌పికి చట్టబద్ధత సహా పలు డిమాండ్లను అమలు చేస్తానంది. ఆ హామీలను ఏళ్లు గడిచినా అమలు చేయకపోవడంతో కేంద్రం వద్ద తేల్చుకునేందుకు ఎస్‌కెఎం, కెఎంఎం ఆధ్వర్యంలో రైతులు ఢిల్లీకి పయనమవగా పంజాబ్ సరిహద్దులో వారిని పోలీసులు అటకాయించడంతో అక్కడే బైఠాయించి ఆందోళన కొనసాగిస్తున్నారు. అప్పటికీ మోడీ ప్రభుత్వం చలించకపోవడంతో రైతు నేత దల్లేవాల్ గతేడాది నవంబర్ 26న ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. దల్లేవాల్‌కు సంఘీభావంగా 121 మంది రైతులు సైతం ఆమరణ దీక్షకు కూర్చున్నారు. దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుండటం, దేశ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం కావడంతో ఎట్టకేలకు ఫిబ్రవరి మధ్యలో చర్చలకు మోడీ సర్కారు ఒప్పుకుంది. ఇంత జరిగినా ఎంఎస్‌పికి చట్టబద్ధతపై కేంద్రం కట్టుబడకపోగా, సాగిస్తున్న సాగదీత, దాటవేత, మభ్యపెట్టే ఎత్తులు ప్రభుత్వ రైతు వ్యతిరేకతను ప్రస్ఫుటిస్తోంది. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సాగిన వీరోచిత రైతు పోరాటం ఒక్క మోడీ ప్రభుత్వానికే పరిమితం కాదు. ప్రభుత్వం మద్దతిస్తున్న అలాగే ప్రభుత్వానికి మద్దతిస్తున్న కార్పొరేట్లకు, కార్పొరేట్ అనుకూల విధానాలను సవాల్ చేసింది. అప్పుడు ఇచ్చిన హామీల అమలు కోసం ఇప్పుడు మరో పోరాటం మొదలైంది. ఇప్పుడే అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ ఎన్నికయ్యాక సుంకాలపై చర్చలు ఊపందుకున్నాయి. మనం ఎగుమతి చేసే వ్యవసాయోత్పత్తులపై సుంకాలు తక్కువ వేయాలని, మనకు వచ్చే దిగుమతులపై సుంకాలు తగ్గించాలన్న డిమాండ్ అమెరికా, సామ్రాజ్యవాద దేశాల నుంచి వస్తోంది. అదే జరిగితే మన వస్తువుల ఎగుమతులు తగ్గుతాయి. మనకు వచ్చే దిగుమతులు పెరుగుతాయి. బయటి నుంచి వచ్చిన వస్తువులు మార్కెట్‌లో తక్కువ ధరకు లభిస్తే దేశీయ ఉత్పత్తులకు గిరాకీ తగ్గుతుంది. ఆ మేరకు వాటిని ఉత్పత్తి చేసే రైతులు నష్టపోవాల్సి ఉంటుంది. అమెరికాలో రైతులకు భారీ సబ్సిడీలు ఇస్తున్నారు. అందుచేత వారి సరుకులను తక్కువ ధరకు అమ్మగలుగుతారు. సుంకాల తగ్గింపు కూడా తోడైతే ఇంకా తగ్గుతాయి. ఇక్కడ మన ప్రభుత్వం ఉన్న సబ్సిడీలను ఎత్తివేసింది. ఎంఎస్‌పి కూడా అమలు చేయడం లేదు. అంటే మన రైతులు చితికిపోవడం ఖాయం. ఈ నేపథ్యంలో ట్రంప్ టారిఫ్ యుద్ధానికి సన్నద్ధమైన ఈ సమయంలోనే ఏడాదిగా ఆందోళన చేస్తున్న పంజాబ్ రైతులపై రాజ్యం అణచివేతకు పాల్పడటం యాదృచ్ఛికంగా కనిపించట్లేదు. నయా ఉదారవాద విధానాల పర్యవసానాలు ఇలానే ఉంటాయి. వాటిని వదిలించుకోకపోతే రైతుకు రక్షణ లేదు. ఈ దేశానికి ఆహార భద్రతా ఉండదు.

# ఇజ్రాయిల్ మారణకాండ



ఒకపక్క కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉండగానే బుధవారం నాడు గాజాపై ఇజ్రాయిల్ దాడులకు తెగబడడం, వందలమంది ప్రాణాలను బలిగొనటం అత్యంత దుర్మార్గమైన చర్య. కాల్పుల విరమణకు సంబంధించిన రెండో దశ చర్చలు ఈ కాల్పుల మధ్యనే జరుగుతాయంటూ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు హూంకరించటం తీవ్రమైన బరితెగింపు! అమెరికా వత్తాసును చూసుకొని, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఇజ్రాయిల్ మళ్లీ ఈ మారణకాండకు తెగించింది. 2023 అక్టోబరు ఏడో తేదీన మొదలైన ఇజ్రాయిల్ దాడుల పర్వం అంతకంతకూ తీవ్రమై, జాతిహననమే లక్ష్యంగా సాగింది. 2025 జనవరిలో కాల్పుల విరమణ ఒప్పందం జరిగే సమయానికి దాదాపు 50 వేల ప్రాణాలను బలిగొంది. లక్షా 12 వేల మంది గాయపడ్డానికి కారణమైంది. దాడుల సమయంలో నెతన్యాహు ప్రభుత్వం అన్ని మానవీయ విలువలను, చట్ట నిర్దేశాలను కాలరాసింది. పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించుకుంటూ ప్రజలను గాజా ప్రాంతం వైపు తరుముతూ, అక్కడ కిక్కిరిసిన జనాలపై వైమానిక దాడులకు దిగింది. నివాస ప్రాంతాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, శరణార్థి శిబిరాలు, వివాహ ఊరేగింపులు, సహాయక కేంద్రాలూ %ా% ఇలా అన్నింటిపైనా బాంబుల వర్షం కురిపించి, పెద్ద సంఖ్యలో సామాన్యుల ప్రాణాలను పొట్టన పెట్టుకొంది. మృత్యువాత పడ్డ వారిలో మహిళలు, బాలలూ అధిక సంఖ్యలో ఉండటానికి నెతన్యాహు నిరంకుశ నెత్తుటి దాహమే కారణం. ఐక్యరాజ్య సమితి, అనేక దేశాలూ ఈ దుర్మార్గం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసినా, దాడులను నిలిపివేయాలని కోరినా ఇజ్రాయిల్ లక్ష్యపెట్టలేదు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధానికి తెర పడుతుందని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ %ా% కొద్ది రోజులకే తన అసలు రూపం బయట పెట్టుకున్నాడు. పాలస్తీనాను విధ్వంసం చేసిన ఇజ్రాయిల్‌కు వంత పాడడం మొదలు పెట్టాడు. గాజా ప్రాంతాన్ని తాము స్వాధీనం చేసుకుంటామని, అక్కడి ప్రజలు ఇతర దేశాల రక్షణలోకి వెళ్లిపోవాలంటూ చేసిన సూచనను అరబ్ దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. హమాస్‌ను ఉద్దేశించి తాజాగా ట్రంప్ చేసిన హెచ్చరికలు శాంతిని నెలకొలిపే మధ్యవర్తిలా కాక దురాక్రమణదారు బెదిరింపుల్లా ఉన్నాయి. 'మీ దగ్గర ఉన్న బందీలందరినీ వెంటనే వదిలిపెట్టండి. లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయం'టూ నెతన్యాహు, ట్రంప్ ఒకే స్వరంతో బెదిరించటం కాల్పుల విరమణ ఒప్పందానికి విరుద్ధంగా ఉంది. ఇజ్రాయిల్ చెరశాలల్లో ఉన్న వేలాదిమంది పాలస్తీయన్లను విడుదల చేయటం, దానికి ప్రతిగా హమాస్ తన వద్ద ఉన్న బందీలను విడిచిపెట్టటం అనేది ఒప్పందంలో ఒక భాగం. దానికి కొనసాగింపుగా రెండో విడత చర్చలు కూడా జరపాల్సి ఉంది. కానీ, ఇజ్రాయిల్ అందుకు సిద్ధంగా లేదు. పాలస్తీనా భూభాగంలో తన బలగాలను కొనసాగిస్తూ, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కవ్వింపు చర్యలకు దిగుతోంది. ఈ ఒప్పంద కాలంలోనే ఇజ్రాయిల్‌కు అమెరికా రూ. 6.38 లక్షల కోట్ల విలువైన బాంబులు, క్షిపణులను విక్రయించే ఒప్పందం కుదిరింది. 20 లక్షల మంది పాలస్తీయన్లకు జోర్డాన్‌లో ప్రత్యామ్నాయ నివాసం కల్పించాలని ఆదేశ రాజును ట్రంప్ ఆదేశించాడు. చెప్పినట్టు చేయకపోతే తమ దేశం నుంచి సహాయం నిలిపివేస్తామని బెదిరించాడు. ఈ విధంగా పశ్చిమాసియాలో నిత్యం అశాంతిని రాజేయటానికి, ఉద్రిక్త పరిస్థితులు కొనటానికి అమెరికా ఆజ్యం పోస్తోంది. తాము చెప్పినట్టు వినాలని, లేకుంటే దాడులనో, సహాయ నిరాకరణనో ఎదుర్కోవల్సి ఉంటుందని నేరుగా బెదిరించటం సమస్యలను మరింత జఠిలం చేస్తోంది. తాజాగా ఇజ్రాయిల్ కిరాతకమైన వైమానిక దాడులకు దిగటం ద్వారా తాము రెండు విడత చర్చలకు సుముఖంగా లేమని సంకేతాలిచ్చింది. మార్చి 2 నుంచి గాజా ప్రజలకు తాగునీరు, తిండి, మందులు, ఇతర నిత్యావసర వస్తువులు అందకుండా చేసింది. ప్రజలను ఆకలితో, రోగాలతో అల్లాడేలా చేసి, ఆపై దాడులు చేసి, పాలస్తీనాను పూర్తిగా దురాక్రమణ చేయాలనేది నెతన్యాహు అమానుష వ్యూహంగా కనిపిస్తోంది. అమెరికా కనుసన్నల్లో జరుగుతున్న ఈ దారుణ మారణకాండకు నిరసిస్తూ అంతర్జాతీయ సమాజం గొంతెత్తాలి. దాడులను విరమించి, శాశ్వత శాంతి నెలకొనేలా చర్చల ప్రక్రియ ప్రారంభించాలని ఒత్తిడి చేయాలి.

# భరత మాత ముద్దు బిడ్డలు



షహీద్ దివస్.. నేడు ఈ వీరుల త్యాగాలకు దేశం గర్విస్తోంది. భరతమాతను దాస్యశృంఖాల నుంచి విడిపించడానికి అసమాన పోరాటం చేసిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను నాటి బ్రిటిష్ ప్రభుత్వం అన్యాయంగా ఉరికంబం ఎక్కించింది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ముగ్గురు యోధులు బలి దానం చేసిన రోజు. 23 ఏళ్లకు ఉరికంబం ఎక్కిన వీరుల త్యాగాలు ఎప్పటికే ఆదర్శమే. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం లభిస్తుందని నమ్మిన తొలితరం విప్లకారుడు భగత్ సింగ్. చిన్న వయసులోనే ఆ ముగ్గురు వీరులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. ఉరిని కూడా ఆనందంగా స్వీకరించి బలిదానం చేసిన రోజు. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీద్ దివస్‌గా జరుపుకుంటున్నాం. ఆ ముగ్గురూ భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు. బ్రిటిష్ పాలన అంతం కావాలని వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం. ఉరికంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరగనివ్వని ఈ యోధు లు, చావును కూడా ఎంతో ఆనందంగా స్వీకరించారు. 1931 మార్చి 23న ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న లాహోర్ లోని సెంట్రల్ జైల్లో ఉరి తీశారు. వారి మృతదేహాలను రహస్యంగా హుస్సేనివాలాకు తరలించారు. భరత మాతను బ్రిటిషర్ల చెర నుంచి విడిపించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్ ఒకరు. అందుకే ఆ విప్లవ వీరుడిని షహీద్ భగత్ సింగ్‌గా పిలుస్తారు. 1907 సెప్టెంబరు 28న ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహోర్‌లో జన్మించిన భగత్ సింగ్ చిన్నవయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. తనకు వివాహం చేయాలన్న తల్లిదండ్రుల నిర్ణయం తెలుసుకున్న భగత్, ఆ ప్రయత్నాన్ని మానుకోమని ఉత్తరం రాసిపెట్టి ఢిల్లీకి చేరారు. దైనిక్ అర్జున్, ప్రతాప్ లాంటి పత్రికల్లో కొంతకాలం పనిచేసిన భగత్ సింగ్‌కు ఆ సమయంలోనే గణేష్ విద్యార్థి, బటుకేశ్వరదత్ లాంటి విప్లవకారుల సహచర్యం లభించింది. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం సిద్ధించగలదని భావించిన భగత్ సింగ్ 'నౌ జవాన్ భారత్ సభ' ను 1924లో స్థాపించారు. భగత్ సింగ్, సుఖదేవ్, భగవతీ చరణ్‌లు ఆ సమయంలో తమ రక్తంతో ప్రమాణ పత్రంపై సంతకం చేశారు. అప్పుడే కాన్పూర్‌లో వరదలు రావడంతో సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకున్న భగత్ సింగ్‌కు చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిచయం ఏర్పడింది. తరువాతి కాలంలో వారు ప్రాణ స్నేహితులుగా మారారు. నౌ జవాన్ భారత సభ ద్వారా యువతను ఆకర్షించడమే కాకుండా వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారు. చిన్నతనంలో ఐరోపా విప్లవ ఉద్యమాల గురించి చదివి సామ్యవాదానికి ఆకర్షితులయ్యాడు. ఈ స్ఫూర్తితో హిందూస్థాన్ గణతంత్ర సంఘంలో ముఖ్య నాయకుల్లో ఒకరిగా ఎదిగారు. ఆ తర్వాత ఈ సంస్థను హిందూస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చారు. రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64 రోజుల నిరాహార దీక్షను చేపట్టడం ద్వారా భగత్ సింగ్ అఖండ భారతావని మద్దతును కూడగట్టుకున్నాడు. పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ మరణానికి కారణమైన పోలీస్ అధికారి స్కాట్స్ హత్యకు భగత్ సింగ్ వేసిన పథకం విఫలమైంది. స్కాట్స్ అనుకుని మరో ఎస్ఐ సాండర్స్‌ను హత్య చేశారు. 1929 ఏప్రిల్ 8న పార్లమెంట్ హాల్‌లో పొగబాంబు విసరడంతో భగత్ సింగ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. తన స్వాతంత్ర్య కాంక్షను తెలియజేయడానికే బాంబు వేశాం తప్ప, ఎవరినీ హత్య చేయడానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. భగత్ సింగ్‌తోపాటు సుఖ్‌దేవ్, రాజ్‌గురులు కూడా ఈ దాడిలో పాల్గొన్నారు. పార్లమెంట్ హాల్లో మనుషులు లేని ప్రదేశంలోని సాధారణ బాంబు విసిరి భారతీయుల మనోగతాన్ని తెలియజేయాలన్నదే ఈ వీరులు ప్రధానోద్దేశం. అయితే దీన్ని తీవ్రంగా పరిగణించిన బ్రిటిష్ ప్రభుత్వం విచారణ త్వరగా పూర్తిచేసి ఉరిశిక్షను అమలు చేసింది. తన కొడుకును కేసునుంచి బయటపడేయడానికి భగత్ సింగ్ తండ్రి చాలా ప్రయత్నించారు. అయితే తండ్రి ప్రయత్నాలను వారించిన ఆయన, దీని వల్ల ప్రయోజనం ఉండదని తెలిపాడు. మమ్మల్ని విడిచిపెట్టే ఉద్దేశం బ్రిటిష్ ప్రభుత్వానికి లేదు కాబట్టి దీనిపై దొంగ సాక్ష్యాలను సృష్టించి విచారణను వేగంగా పూర్తిచేయడానికి ఏర్పాటు చేస్తుందంటూ తెల్లదొరల అంతరంగాన్ని ముందే పసిగట్టి తండ్రికి తెలియజేశారు భగత్‌సింగ్. అనుకున్నట్టుగానే ఈ ముగ్గురు వీరుల్ని బ్రిటిష్ ప్రభుత్వం దోషులుగా నిర్ధారించి ఉరికంబం ఎక్కించింది. మార్చి 23 న సెంట్రల్ జైలులో సాయంకాలం 7.33 గంటలకు విప్లవ వీరులను ఉరి తీశారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరితాడును ముద్దాడి, ప్రాణత్యాగం చేశారు. నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరిశిక్ష అమలులో లేదు. అందుకే వారి మృతదేహాలను జైలు వెనుక గోడలు పగులగొట్టి రహస్యంగా తీసుకెళ్లి సట్లెజ్ నదీ తీరాన దహనం చేశారు. మృతదేహాలు ప్రజల కంటబడితే ఉపద్రవం ముంచుకొస్తుందనే ఇలా చేశారు. ఈ అమరవీరుల త్యాగం ఎప్పటికీ వృథా కాదు, ఓ అమరుడా ఎల్లవేళలా ప్రతి భారతీయ గుండెల్లో ఉంటారు మీ త్యాగం అందుకో మా ప్రత్యేక జోహార్లు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పాత బంధం బయటపడింది



హైదరాబాద్: డీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డి, కెటిఆర్ కలిసి దుష్ప్రచారం చేస్తూ.. లేని అంశాన్ని భూతద్దంలో చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం జరిగిన చెన్నై సదస్సులో ప్రాంతీయ పార్టీల స్వప్రయోజనాలే కనిపిస్తున్నాయన్నారు. ఈ సదస్సుతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పాత బంధం బయటపడిందని అన్నారు. ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టిపెట్టాలని పేర్కొన్నారు. దేశంలో లేని సమస్యను సృష్టించి బిజెపి, కేంద్రానికి వ్యతిరేకంగా సమావేశం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్ విధివిధానాలపై ఇంకా చర్చనే జరగలేదని చెప్పారు. ఇప్పటివరకూ డీలిమిటేషన్‌పై ఉన్న చట్టాలు చేసి కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని అసత్య ప్రచారం చేయడం సరికాదని.. డీలిమిటేషన్‌పై కేంద్ర ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందని అన్నారు.

## ఇండియా కూటమిలో పార్టీలకు సమన్వయ విధానం అవసరం



న్యూఢిల్లీ : ఇండియా కూటమిలో పార్టీలకు సమన్వయ విధానం , సైద్ధాంతిక చట్రం, భవిష్యత్తు కోసం ఒక కార్యక్రమం అవసరమని రాజ్యసభ ఎంపి కపిల్ సిబాల్ పేర్కొన్నారు. ఇండియా బ్లాక్ ఒక కూటమిగా కనిపించాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉన్నట్లు పార్టీలన్నీ విడివిడిగా ఉండకూడదని అన్నారు. ఆదివారం జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి లేదా జాతీయ స్థాయితో సంబంధం లేకుండా జాతీయంగా ప్రాముఖ్యత కలిగిన అంశాలపై పార్టీల ఆలోచనా విధానంలో సమన్వయం ఉండాలని, అందుకు తగిన యంత్రాంగాన్ని నిర్మించుకోవాలని అన్నారు. ఇండియా బ్లాక్ అభిప్రాయాన్ని వెల్లడించే తగిన ప్రతినిధి లేకపోతే ప్రభావవంతంగా ముందుకు సాగుతుందని తాను భావించడం లేదని అన్నారు. ఈ అంశం అందరికీ నచ్చకపోవచ్చని, ఇది సరైన సమయం కాదని వారు భావించవచ్చని , కానీ తాను కూటమి తరపున మాట్లాడటం లేదని అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు భవిష్యత్తు ఉందని తాను భావిస్తున్నానని, అయితే అది ఏ రూపం తీసుకుంటుందో, ఏ నిర్మాణక్రమంలోకి మారుతుందో చూడాలని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టడంపై సైతం స్పందించారు. బిజెపికి మెజారిటీ లేనందున ఎన్‌డిఎ కూటమిలోని భాగస్వామ్య పార్టీల వైఖరి చూడాలని అన్నారు. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, దీంతో వక్ఫ్ బిల్లు ప్రభావం ఆ ఎన్నికలపై ఎలా ఉంటుందోనని బిజెపి ఆందోళన చెందుతోందని అన్నారు.

## ‘ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో తెలుసా’



సూర్యాపేట జిల్లా: కేటీఆర్ ఓ పిలగాడంటూ వ్యాఖ్యానించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. పదేళ్లు దక్షిణ తెలంగాణను కేసీఆర్ ముంచాడని.. కేటీఆర్‌కు జిల్లాకు వచ్చే హక్కే లేదంటూ వ్యాఖ్యానించారు. పాలకవీడు మండలం జానపహాడ్ లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో జగదీష్ రెడ్డికి తెలుసా అంటూ ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు జిల్లా పరిషత్‌లను గెలుస్తాం. ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని వైఎస్సార్ చొరవతో ప్రారంభించుకున్నాం. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం బాధాకరం. ఎస్ఎల్‌బీసీ సొరంగంపై రేపు(సోమవారం) సీఎం సమీక్షించనున్నారు. 85 శాతం పూర్తయిన బ్రాహ్మణ వెల్లంలను కేసీఆర్ పూర్తి చేయలేదు” అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 30న ఉగాది నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇస్తున్నామని.. సీఎం చేతుల మీదుగా హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి పథకాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. 80 శాతం ప్రజలు రేషన్ బియ్యాన్ని తినడం లేదు. రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు అమ్ముకుంటున్నారు. తెలంగాణలో 84 శాతానికి సన్నబియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నాం” అని ఉత్తమ్ తెలిపారు.

## కాంగ్రెస్ సర్కార్ అసమర్థ పాలనతోనే రైతులకు కష్టాలు




సిద్దిపేట: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్ చేశారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో నిన్న(శనివారం) రాత్రి కురిసిన వర్షాలు, వడగండ్ల కారణంగా దెబ్బతిన్న పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తోందన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. రైతు బంధు రూపంలో కేసీఆర్ రైతులకు నేరుగా సాయం చేశారు. వానా కాలం యాసంగి రైతుబంధు రూ. 15 వేలు వెంటనే విడుదల చేయాలి. పంటల బీమా ఉండే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదు. రైతులకు మూడు పంటల బీమా రాలేదు. రుణమాఫీ చేయలేదు ఇచ్చామని.. అబద్ధాలు ఆడుతున్నారు” అని కాంగ్రెస్‌పై హరీష్‌రావు మండిపడ్డారు. “రేవంత్ రెడ్డి అన్ని అబద్ధాలు ఆడుతున్నారు. ఎండల వల్ల పంటలు ఎండటం లేదు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయి. వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆర్థిక సాయం చేసి అందుకోవాలి. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి” అని హరీష్‌రావు పేర్కొన్నారు.

# అమిత్ షా భాషా రాజకీయ డ్రామా



జాతీయ విద్యావిధానం, త్రిభాషా సూత్రంపై తమిళనాడుకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య వివాదం సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా శుక్రవారం (21.3.2025) నాడు రాజ్యసభలో హిందీని సమర్థిస్తూ తమిళనాడుపై పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. హిందీ ఏ భాషకూ పోటీకాదని, అన్ని భాషలకూ సోదరభాష అని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ ఈ విధంగా అన్ని భాషలకూ ప్రాచుర్యం కల్పించడానికి మోడీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని, మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళభాషలోనే అందిస్తామన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తమిళనాడు ఓట్ల వేట కోసం ఇదో పాచిక తప్ప తమిళ భాషలో మెడికల్, ఇంజినీరింగ్ విద్యాబోధన ఎంతవరకు ఆయా అభ్యర్థులకు భవిష్యత్‌లో ప్రయోజనం కలిగిస్తుందో, దాని వల్ల ఉద్యోగాలు తమిళనాడుతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఎంతవరకు లభిస్తాయో ప్రశ్నార్థకమే. ఆంగ్ల (అల్లోపతి) వైద్య విద్యను హిందీలో బోధించే అధ్యాయానికి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా 2022 లో మధ్యప్రదేశ్‌లో తెరలేపారు. ముందుగా ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అనాటమీ, బయో కెమిస్ట్రీ, ఫిజియాలజీలను హిందీలో బోధించాలని నిర్ణయించారు. ఇది స్థానిక వాదాన్ని బలపర్చడానికి బాగానే ఉన్నట్టు అనిపిస్తోంది. కానీ మధ్యప్రదేశ్‌లో హిందీలో వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులు ఉద్యోగాల వేటలో ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు, ఉదాహరణకు దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లినప్పుడు వారి హిందీ వైద్య విద్య ఎంతవరకు ఆచరణలో ప్రయోజనం కలిగిస్తుందో చెప్పలేం. హిందీ పాఠ్యగ్రంథాల్లో కూడా అనాటమీ, బయోకెమిస్ట్రీ, ఫిజియాలజీ అనే పదాలను ఉన్నది ఉన్నట్టు హిందీలోనే రాశారని తెలుస్తోంది. ఆ పదాలను హిందీలో ఎందుకు అనువదించలేకపోయారు? అలా అనువదిస్తే ఎవరికైనా అర్థం అవుతుందా? ఆంగ్లంలో ప్రాచుర్యం పొంది, స్థానిక ప్రాంతీయ భాషల్లో కలిసి మన వ్యవహారాల్లో వాడుక అవుతున్న ఆంగ్ల పదాలకు అచ్చమైన తెలుగు పదాలు సరిగ్గా ఉండవు. ఉదాహరణకు రైలు అనే ఆంగ్లపదం ఎవరికైనా సులువుగా అర్థమవుతుంది. దానిని తెలుగులో ధూమశకటం అని పిలిస్తే ఎవరికీ అర్థం కాక గందరగోళం ఏర్పడుతుంది. తెలుగు మాధ్యమంలో చదువుకొన్న పట్టభద్రులు బయట ఉద్యోగాలు దొరక్క, ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడలేక, అభాసుపాలైన ఉదంతాలు ఎన్నో కనిపిస్తాయి. ప్రాంతీయ భాషల్లో ఉన్నత చదువులు చెప్పొద్దని, చదవొద్దని, ఎవరూ అనరు. అది ఎంతవరకు ఉపయోగపడుతుందో అనుభవపూర్వకంగా తెలుసుకోవాలి. ఉదాహరణకు తెలుగు మాధ్యమంలోని సైన్స్ పుస్తకాల్లో వెన్నెముక కలిగిన జంతువులకు కశేరుకాలు, వెన్నెముక లేని జంతువులకు అకశేరుకాలు అని అనువాదం చేశారు. అది ఎవరికీ అర్థంకాక జుత్తుపీక్కుంటున్నారు. ఇలాంటి పదాలు నేర్చుకుని తెలుగు మాధ్యమ విద్యార్థులు ఏ రకంగా ఉద్యోగాలు సంపాదిస్తారు? అలాగే ఆంగ్ల వైద్య పుస్తకాలను తమిళంలో కానీ, హిందీలో కానీ అనువదించడం రాజకీయ పన్నాగమే తప్ప ఎవరికీ వాస్తవంగా ఎలాంటి ప్రయోజనం ఉండబోదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. వైద్యం లేదా ఇంజినీరింగ్ నిరంతరం జరిగే పరిశోధనల మీద, నూతన ఆవిష్కరణల మీద ఆధారపడి ఉంటాయి. కాలానుగుణంగా ఆధునికంగా వచ్చే పరిణామాల బట్టి బోధనాంశాలు మారుతుంటాయి. సాధారణంగా పరిశోధన గ్రంథాలు ఆంగ్లంలోనే ఉంటాయి. అలాంటప్పుడు ప్రజలకు అర్థం కాని రీతిలో మాతృభాషలోకి పాఠ్యగ్రంథాలను అనువదించడం ఆయా అభ్యర్థులకు హాని చేయడమే అవుతుంది. ఇంజినీరింగ్ విద్యను మాతృభాషల్లో బోధించాలని నాలుగేళ్ల క్రితం కేంద్రం నిర్ణయించింది. ఆ మేరకు తెలుగుతోపాటు మరో నాలుగు ప్రాంతీయ భాషల్లో ఇంజినీరింగ్ విద్యాబోధనను దేశంలోని 14 ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాలు, దళితులు ఇంజినీరింగ్ విద్యను సులభంగా నేర్చుకోడానికి ఇది తోడ్పడుతుందని సూచించారు. కానీ మాతృభాషల్లో ఇంజినీరింగ్ తదితర సాంకేతిక విద్యల బోధన అనే లక్షాన్ని సాధించాలంటే ఆంగ్లంలో ఉండే ఆయా పాఠ్యగ్రంథాలను విద్యార్థులు సులభంగా విద్యార్థులు అర్థం చేసుకునేలా ఆయా భాషల్లోకి అనువదింప చేయాలి. అలాగే మాతృభాషల్లో సాంకేతిక విద్యలు చదువుకున్న వారికి తప్పనిసరిగా మంచి ఉద్యోగాలు లభించేలా పాలకవర్గాలు బాధ్యత వహించాలి. అలా కాకుంటే ఆ వైఫల్యం మాతృభాషల్లో పైచదువులు చదువుకునే పిల్లల భవిష్యత్తుపై విపరీత ప్రభావం పడుతుంది. మాతృభాష గొప్పదే అయినా వాస్తవాలను పరిశీలిస్తే కిందిస్థాయి నుంచి పై వరకు తల్లిదండ్రులు తమ పిల్లలను ఆంగ్లంలో బోధించే ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పించడం పరిపాటిగా సాగుతోంది. కొన్ని రాష్ట్రాలో ఒకటో తరగతినుంచే ఆంగ్లంలో బోధించే పద్ధతిని అనుసరిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ లభించని పరిస్థితుల్లో విద్యావంతులైన యువత ప్రైవేట్ రంగం పైనే ఆధారపడక తప్పడం లేదు. విదేశీ ప్రైవేట్ సంస్థలైతే ఆంగ్ల మాధ్యమంలో చదువుకొనే వారికే ప్రాధాన్యం ఇస్తుండటం అందరికీ తెలిసిందే. ఆంగ్లంలో చదువుకున్న వారికి గల ఉద్యోగ అవకాశాలు మాతృభాషా మాధ్యమాల్లో చదువుకునే వారికి ఉండవు. ఇలాంటి పరిస్థితుల్లో తమిళనాడులో వైద్య, ఇంజినీరింగ్ విద్యాబోధనలను తమిళంలోనే అందించాలని కేంద్ర మంత్రి అమిత్ షా పట్టుపట్టడం చూస్తుంటే ఇదో పెద్ద రాజకీయా డ్రామా అనిపించక తప్పదు.

# గతి తప్పిన మీడియా!




తెలంగాణ అసెంబ్లీకి 2023 డిసెంబర్‌లో ఎన్నికలు జరగడానికి కొన్ని రోజుల ముందు ఒక చానెల్ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, నేనూ కలసి ఇంటర్వ్యూ చేసిన కార్యక్రమం ప్రసారం చేసింది. రేవంత్ రెడ్డి నోటినుంచి మాటలు దూకుడుగా వస్తున్నాయనీ, ప్రశాంతంగా మాట్లాడితే బాగుంటుందనీ సూచించాను. తక్కిన ప్యానలిస్టులు కూడా ఏకీభవించారు. ‘ఎదుటివాళ్ళు ఫుట్ బాల్ ఆట కాలితో ఆడుతుంటే నన్ను చేతితో ఆడమంటున్నారు. ఎట్లా సాధ్యం?’ అని రేవంత్ రెడ్డి ఎదురు ప్రశ్నించారు. ఎన్నికలు అయిన తర్వాత మాజీ మంత్రి హరీశ్ రావును కలిసినప్పుడు ‘మీరు ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డిగారు అనండి. దానివల్ల మీకే మంచి పేరు వస్తుంది’ అని సలహా చెప్పాను. ఇద్దరూ నా సలహా పాటించలేదు. ఎవరి కారణాలు వారికి ఉండవచ్చు. దరిమిలా రాజకీయాలలో సంభాషణ నానాటికీ తీసికట్టు అన్న విధంగా ఎంత దిగజారిందో అందరం గమనిస్తూ, బాధపడుతూనే ఉన్నాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభలూ (లెజిస్లేచర్), అధికార యంత్రాంగం (ఎగ్జిక్యూటివ్), న్యాయస్థానాలూ (జుడీషియరీ) మూడు స్తంభాలు. ఆ మూడూ బీటలువారి బలహీనపడకుండా ప్రజాస్వామ్య సౌధాన్ని నిటారుగా నిలిచి ఉండేలా చూసే బాధ్యత నాలుగో స్తంభమైన మీడియాది. అందుకే దాన్ని పోర్త్ ఎస్టేట్ అన్నారు. ‘గోదీ మీడియా’గా మారి ప్రధాన స్రవంతికి చెందిన పత్రికలూ, టీవీ చానళ్ళూ అధికారంలో ఉన్నవారి ఒడిలో కూర్చొని వారి భజన చేస్తుంటే సోషల్ మీడియా ప్రాముఖ్యం పెరిగింది. మా తరం కంటే ముందు తరంవారికి 1955లో ఆంధ్ర అసెంబ్లీ ఎన్నికలు జరినప్పుడు కమ్యూనిస్టు పార్టీనీ, బసవపున్నయ్య వంటి నాయకులనూ ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రికల సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావు, పండితారాధ్యుల నాగేశ్వరరావు చీల్చిచెండాడిన ఉదంతం గుర్తు ఉండే ఉంటుంది. నార్లవారు కాంపెయిన్ జర్నలిజానికి ఆద్యుడు. ఆ ఎన్నికలలో గెలుస్తారని అనుకున్న కమ్యూనిస్టులు ఓడిపోవడానికి ఈ సంపాదకులు కొంతవరకు కారణం. అదంతా ఎన్నికల వరకే పరిమితం. వారిద్దరూ తెలుగు పత్రికా వ్యవస్థలో వరిష్ఠ సంపాదకులుగా పేరుప్రతిష్ఠలు కలిగినవారు. 1969లో తొలి ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిని ‘బిడ్డా బ్రహ్మానంద రెడ్డీ’ అని సంబోధించేవారు. ముఖ్యమంత్రి సతీమణి రాఘవమ్మనూ అసభ్యంగా దూషిస్తూ గోడల మీద రాతలు వెలిశాయి. తర్వాత ఉద్యమ నాయకులే అటువంటి రాతలను వ్యతిరేకించడంతో అవి ఆగిపోయాయి. ప్రత్యేక తెలంగాణ మలి ఉద్యమ నాయకుడూ, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మాట కటువుగా ఉండేది కానీ రాజకీయాలతో సంబంధంలేని కుటుంబ సభ్యులపైన నిందారోపణలు ఉండేవి కాదు. ఇప్పుడు అన్ని మర్యాదలూ మంటగలిశాయి. ఎన్నికల తర్వాత సైతం వ్యక్తిగత ద్వేషాలతో హద్దులు మీరి చెలరేగిపోతున్నారు. ఈ వాతావరణాన్ని చూసి భరించలేక సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి, ఎమెస్కో ప్రచురణ సంస్థ యజమాని విజయకుమార్, నేనూ చొరవ తీసుకొని కొన్ని మాసాల కిందట హైదరాబాద్‌లో ఒక సమావేశం నిర్వహించాం. నిగ్రహం, నైతికత పాటించవలసిందిగా మీడియా పెద్దలకూ, రాజకీయ నాయకులకూ విజ్ఞప్తి చేశాం. అదే రకమైన సమావేశాన్ని విజయవాడలో నిర్వహించాం. కొన్ని పార్టీలకి సొంత పత్రికలూ, చానళ్ళూ, వెబ్ సైట్లూ ఉన్నాయి. మరికొన్ని పార్టీల అధినాయకుల ఎజెండా, కొందరు పత్రికాధిపతుల ఎజెండా ఒక్కటే కావడం వల్ల దాని ప్రభావం కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నది. అన్ని పార్టీలూ శక్తికొలది సోషల్ మీడియా వ్యవస్థలను పోషిస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీ కార్యక్రమాలపైన దృష్టిపెట్టడం, ఆ పార్టీని ఎండగట్టడం, దుష్ప్రచారం చేయడం, అప్రతిష్ఠపాలు చేయడం వాటి పని. సోషల్ మీడియాలో పని చేస్తున్న కొందరు వ్యక్తులు రాజకీయ నాయకుల మెప్పుకోసం వారిని ఆకాశానికి ఎత్తుతూ, వారి ప్రత్యర్థులను నేలబారుగా చూపుతున్నారు. ఈ క్రమంలో మహిళలను సైతం ఉపేక్షించడం లేదు. ఇటువంటివారు జర్నలిస్టులుగా చెలామణి అవుతున్నారని ముఖ్యమంత్రి ఆరోపణ. ఎవరు నికార్సయిన జర్నలిస్టో, ఎవరు కాదో నిగ్గుతేల్చాలని మీడియా యజమానులకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయ, మీడియా రంగాలలో బాధ్యులంతా చర్చించుకొని లక్ష్మణరేఖను కొత్తగా నిర్వచించుకొని నియంత్రణ పాటించకపోతే రాష్ట్ర ప్రతిష్ఠ మరింత దిగజారుతుంది.

# దక్షిణాది గొంతు నులుముతున్న డీ లిమిటేషన్

ఈస్టిండియా పాలకులు భారతదేశాన్ని నాడు తమ వలస (బానిస) దేశంగా రూపొందించుకున్నారు. అంటే పాలిచ్చే పాడి ఆవుగా తమ గాటన కట్టేసుకున్నారు. భారతీయులనే లేగదూడల గొంతు తడుపుతూ కడవల కొద్దీ పాలు పితికి తమ దేశానికి కబళించుకువెళ్లారు. నేడు దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకొని ‘ఒక దేశం -ఒకే భాష -ఒకే జీఎస్టీ -ఒకే ఎన్నిక -ఒకే జాతీయ విద్యా విధానం -డీ లిమిటేషన్’ అనే లింకుల గొలుసుతో నార్త్ ఇండియా పాలకులు తమ గాటన కట్టేసుకోబోతున్నారని వాపోతున్నారు దక్షిణ భారతీయులు. ‘జనాభాను నియంత్రించండి! దేశాభివృద్ధికి తోడ్పడండి!’ అన్న నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం, కుటుంబ నియంత్రణను పాటించటమే కాదు, గణనీయ ఆర్థికాభివృద్ధినీ సాధించాయి దక్షిణ భారత రాష్ట్రాలు. కానీ, అవిద్య, అంధ విశ్వాసాలలో కూరుకుపోయి, జనాభా నియంత్రణను పాటించని కారణంగా అత్యధిక జనాభాకు, పేదరికానికి నిలయాలయ్యాయి ఉత్తర భారత రాష్ట్రాలు. నేడు ‘ఆదాయం కొద్దీ జీఎస్టీ- జనాభా కొద్దీ ఆదాయం పంపిణీ’ అంటూ 1.రూపాయి జీఎస్టీని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు అందులోనుంచి సగటున 0-30 పైసలు విదిల్చుతున్నారు. అదే రూపాయినందిస్తున్న ఉత్తరాది రా ష్ట్రాలకు వారిచ్చిన రూపాయికి అదనంగా 3 రూపాయలు కలిపి, సగటున 4 రూపాయలు కట్టబెడుతున్నారు నార్తిండియా పాలకులు. నాటి కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పాటించినందుకు, దక్షిణాది రాష్ట్రాలకు వారు విధిస్తున్న కఠి న శిక్ష అని వాపోతున్నయి దక్షిణ భారత రాష్ట్రా లు. 2.ఒకే జాతీయ విద్యావిధానం పేరిట, హిందీ భాషా సంస్కృతులతో దక్షిణాది భాషా సంస్కృతులపై దాడి పూనుకోవటం మరో శిక్ష. 3.తమ చేతి రిమోట్ లాంటి గవర్నర్ల నియామకం ద్వారా దక్షిణ భారత రాష్ట్ర ప్రభుత్వాలను శాసించటం, ఇంకో శిక్ష. 4.రేపో, మాపో ‘డీ లిమిటేషన్’ అంటే, జనాభా ప్రాతిపదికన ‘ఎంపీ’ సీట్ల పెంపు పేరిట, అధిక జనాభా గల ఉత్తరాది హిందీ రాష్ట్రాలలో భారీగా ఎంపీ సీట్లను పెంచుకొని, తద్వారా ఎ.దక్షిణ భారత ఎంపీలతో పనిలేకుండానే అధికారాన్ని చేయటం. బీ.దక్షిణ భారత గొంతును పార్లమెంట్‌లో వినపడకుండా చేయటం. సీ.దక్షిణ భారతాన్ని అణచివేసే చట్టాలను, సంఖ్యాబలం, లేమితో వాటిని అడ్డుకోలేని బలహీన రాష్ట్రాలుగా రూపొందించి, దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా రూపొందించుకోవాలనుకోవటం అతి పెద్ద శిక్ష. ఇప్పటికే 1.కడివెడు జీఎస్టీని ఇస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు ముంతెడు విదిల్చటమే కాదు, 2.దక్షిణ భారత జల వనరులు, ఖనిజాల మీద వారి అజమాయిషీయే. 3.దక్షిణ భారత సాగర తీర భూములను ఖనిజాలను నార్తిండియా పాలకులు తెగనమ్ముకునే చట్టాలూ చేశారు. 4.ఇంకా దయనీయమేమంటే, గంపెడు ఆదాయాన్నిస్తున్న దక్షిణ భారత రైల్వే జోన్‌కు బుట్టెడు నిధులు విదిల్చి - బుట్టెడు ఆదాయాన్నిస్తున్న ఉత్తర భారత రైల్వే జోన్‌కు గంపెడు నిధులు కుమ్మరించటం. 5.అంతేకాదు, ‘నవరత్న’ హెూదాను, ప్రపంచఖ్యాతిని పొంది, వేలాది ఎకరాలలో విశాఖ సాగరతీరాన విస్తరించి ఉన్న అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం, దానికి గనులు కేటాయించకుండా, ఉద్దేశపూర్వకంగా అప్పుల్లోకి నెట్టి, దాన్ని ఆశ్రిత కార్పొరేట్లకు కట్టబెట్టజూస్తున్న అడ్డుకోలేని, కనీసం ప్రశ్నించలేని అసహాయులను చేశారు దక్షిణ భారతీయులను. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, జనాభా నియంత్రణ వల్ల ఎంపీ సీట్లు తగ్గి నార్తిండియా పాలకులను కనీసం ప్రశ్నించలేని, బలహీన స్థితిలో ఉన్నయి దక్షిణాది రాష్ట్రాలు. డీ లిమిటేషన్‌తో ఉనికినే కోల్పోయే ప్రమాదం ముంచుకొస్తుందన్న వాస్తవాన్ని గుర్తించి, దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రజలను ముందుగానే హెచ్చరించిన దీర్ఘదర్శి తమిళనాడు సీఎం స్టాలిన్. డీలిమిటేషన్ ప్రమాదం స్టాలిన్ ఊహ కాదు, ఈపాటికే నార్తిండియా పాలకులు రూపొందించుకున్న ప్రణాళిక అది! ఇప్పుడున్న 543 ఎంపీలకు అదనంగా 300 ఎంపీలను, ఉత్తరాది హిందీ రాష్ట్రాలలోనే పెంచుకోవాలన్నది వారి ప్రణాళిక. ‘దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గవు’ అన్న అమిత్ షా ప్రకటనకు అర్థం పెరగవు అనే కదా! 888 ఎంపీలు కూర్చునేంత సువిశాల పార్లమెంట్ భవన నిర్మాణం, వారి ముందస్తు ప్రణాళికకు నిలువెత్తు నిదర్శనం అంటున్నారు రాజకీయ పరిశీలకులు. దక్షిణ భారతాన్ని కాంగ్రెస్ వాళ్లు రబ్బరు సుత్తితో మోదితే బీజేపీ వారు ఇనుప సుత్తితో మోదుతున్నారు. ఈ విషయంలో రెండు పార్టీలకు గల తేడా అంతే. ఇప్పటి నార్తిండియా పాలకుల ఎత్తుగడలు, ఒకప్పటి ఈస్టిండియా వారి ఎత్తుగడలను గుర్తుకుతెస్తున్నాయంటూ వాపోతున్నారు దక్షిణ భారతీయులు. ఈస్టిండియా పాలకుల ఎత్తుగడలు: 1.హిందూ, ముస్లిం రాజ్యాల మధ్య మత విద్వేష వ్యాప్తి ద్వారా, మెజారిటీ హిందూ రాజుల సమీకరణతో ముస్లిం రాజులను హతమార్చి వారి రాజ్యాలనాక్రమించారు. 2.హిందూ రాజులలో ఒకరికి మద్దతిస్తూ మరొకరిని హతమార్చుతూ అంతిమంగా హిందూ రాజ్యాలనూ దురాక్రమించారు. 3.ఆంగ్లభాష నేర్చినవారికీ ప్రభుత్వోద్యోగాలనూ -పదవులనూ కట్టబెడుతూ తమ భాషా, సంస్కృతులను విస్తరింపజేసుకున్నారు. 4.భారతదేశ ఖనిజ సంపదను తమ కార్పొరేట్లకు కట్టబెట్టుకున్నారు. 5.తమను ప్రశ్నించే పత్రికలను నిషేధించి, తాము చెప్పింది రాసే మీడియాను ప్రోత్సహించారు. ఆ ఎత్తుగడలతోనే భారతదేశాన్ని 200 ఏండ్ల పాటు తమ పాడి పశువుగా వాడుకున్నారు. నేటి నార్తిండియా పాలకులు గూడ 1.‘హిందూత్వ’ నినాదంతో మెజారిటీ హిందూ ఓటర్ల సమీకరణతో అధికారాన్ని దక్కించుకున్నారు. 2.‘కాంగ్రెస్ ముక్త భారత్’ నినాదంతో ప్రాంతీయ పార్టీలతో చేతులు కలిపి, మరో ప్రాంతీయ పార్టీని నిర్వీర్యం చేయటం ద్వారా ‘ప్రాంతీయ పార్టీల ముక్త భారత్’ లక్ష్యంతో దూసుకువెళు తున్నారు. 4.హిందీ నేర్చిన వారికి ప్రవేశ పరీక్షల ద్వారా కేంద్ర ప్రభుత్వోద్యోగాలు ఇస్తూ తమ భాషా సంస్కృతులను విస్తరింపజేసుకుంటున్నారు. 5.తమను నిలదీసే మీడియాను, జర్నలిస్టులను అణచివేస్తూ, తమను ఆకాశానికెత్తే మీడియాను ప్రోత్సహిస్తున్నారు. అందుకే, నాటి ఈస్టిండియా పాలకుల లాగే నేటి నార్తిండియా పాలకులు గూడ దక్షిణ భారతాన్ని తమ పాడి పశువుగా చేసుకుంటారన్న భయాందోళనలో మునిగి తేలుతున్నారు దక్షిణ భారతీయులు. అందుకే కాంగ్రెస్, బీజేపీల నార్తిండియా పాలకులారా.. ఇప్పటికైనా దయచేసి మీ విధానాలను మార్చుకొని, దక్షిణ భారతీయుల భయాన్ని తొలగించండి. ముఖ్యంగా ‘డీ లిమిటేషన్ ప్రక్రియను’ జనాభా ప్రాతిపదికన కాకుండా, ప్రతి రాష్ట్రానికి మినిమం 20 ఎంపీలు మాగ్జిమమ్ 50 ఎంపీలుండేలా, అఖిల పక్షాల ఆమోదంతో రాజ్యాంగాన్ని సవరించండి. తద్వారా, ప్రతి రాష్ట్రానికీ మేము భారతదేశ భాగస్వాములమేనన్న భరోసాను కల్పించండి. అలా జాతీయ సమైక్యతను కాపాడండి, లేకుంటే.. పాక్ పాలకుల నిరంకుశ, అణచివేత, దోపిడీ విధానాలకు విసిగి నాడు బంగ్లాదేశ్ విడిపోయింది. ఐనా సరే, పాక్ పాలకులు తమ విధానాలను మార్చుకోని కారణంగా నేడు ‘బలూచిస్థాన్’ విడిపోయేందుకు ఉద్యమించింది. పాక్ పరిణామాలను చూసైనా నార్తిండియా పాలకులు, తమ విధానాలను మార్చుకుంటారని, ఇటు దక్షిణ భారత, అటు ఈశాన్య రాష్ట్రాల ఉద్యమాలకు బీజాలు పడకుండా, భారత జాతీయ సమైక్యతను కాపాడుతారని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.